Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం, డిసెంబర్ 09, 2024 | సంపుటి - 20 | సంచిక 70 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

ది క్రైమ్ న్యూస్

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064

## జయ జయహే తెలంగాణ.. జననీ జయకేతనం...



# తెలంగాణ తల్లి

ప్రారంభకులు :
గౌరవ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారు

తేదీ : 09 డిసెంబర్, 2024
సమయం : సాయంత్రం 6 : 05 గం.లకు,
స్థలం : డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# టీ- ఫైబర్ యాప్‌ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

## సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు




**ముత్తారం.డిసెంబర్.08.(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను టీ ఫైబర్ ద్వారా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం మంత్రి డి. శ్రీధర్ బాబు హైదరాబాద్ లో టీ - ఫైబర్ యాప్ ను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తో కలిసి లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి ముత్తారం మండలం అడవి శ్రీరాం పూర్ గ్రామ పంచాయతీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గోన్నారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు సమీక్షంలో ఐటీ పరిశ్రమల శాఖ మన రాష్ట్రంలో 7,592 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆజాద్ ఇంజనీరింగ్,ప్రీమియర్ ఎనర్జీస్,గ్లోబల్ ఎన్విరాన్మెంట్,లెన్స్ కార్ట్ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు అందించే టి-ఫైబర్ యాప్ ద్వారా టెలిఫోన్,ఇంటర్నెట్,కేబుల్ టీవీ,కంప్యూటర్ వంటి అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, వీటిని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ముందస్తుగా 3 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి టీ ఫైబర్ యాప్,ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్స్ సౌకర్యాలు కల్పించామని ఇందులో నుంచి వచ్చే అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవలు విస్తరిస్తామని అన్నారు.టీ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా మొదటి సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్బ్యాండ్ కనెక్షన్ అందిస్తామని అన్నారు. మీ సేవా ద్వారా 150 రకాల పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్ సిద్ధం చేయనుందని అన్నారు. మీ సేవలో ప్రభుత్వం కొత్త సర్వీసులు చేర్చిందని, పర్యాటకశాఖ హోటల్స్, పర్యాటక ప్యాకేజీల బుకింగ్, దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వయో వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ సర్టిఫికెట్ల జారి, అటవీ శాఖకు సంబంధించి వన్యప్రాణుల బాధితులకు సహాయం కొత్తవి జారి,వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు తరలించేందుకు అనుమతులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, మంథని ఆర్డీవో సురేష్,డి ఎల్ వో సతీష్, ఎంపీడివో సురేష్ నాయకులు,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, పి ఏ సి ఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు,దొడ్డ గీత రాణి,మద్దెల రాజయ్య,వాజిద్ పాషా, వేల్పూరి సంపత్ రావు, అకోజు అశోక్, బోల్నేని బచ్చం రావు, లక్కం ప్రభాకర్, చంద్ పాషా, బక్కతట్ల వినీత్ యాదవ్, చొప్పరి సంపత్,తూటి రఫీ,గాధం శ్రీనివాస్,చెల్కల జితేందర్,నారెడ్ల సదానందం తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్.ఎఫ్.సి.ఎల్ శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్‌ని వెంటనే తొలగించాలి

- విద్యార్థుల తల్లిదండ్రులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న కీచక ప్రిన్సిపాల్
- ప్రిన్సిపాల్‌ని తొలగించినట్టు బహిరంగ ప్రకటన చేయాలి
- ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్)** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్.ఎఫ్.సి.ఎల్ శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ ని వెంటనే తొలగించాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ ఆర్.ఎఫ్.సి.ఎల్ శ్రీ చైతన్య స్కూల్లో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో, అదే స్కూల్లో విధులు నిర్వహిస్తున్నటువంటి తోటి ఉపాధ్యాయురాలులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని, విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ప్రధానోపాధ్యాయుడే చీకటి కోణంకు తెరలేపుతున్నాడని, గతంలో కూడా ప్రిన్సిపల్ పై అనేక ఆరోపణలు వచ్చాయని, చాలా సంఘటనలకు పాల్పడ్డాడని ఈలాంటి నీచమైన కీచక ప్రిన్సిపాల్ ని స్కూల్ నుండి తొలగించకుండా, శ్రీ చైతన్య యాజమాన్యం ప్రిన్సిపాల్ ని ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. ఇలాంటి ప్రిన్సిపాల్ ని వెంటనే సోమవారం ఉదయం కల్లా తొలగించాలని, తొలగించినట్టు బహిరంగ ప్రకటన చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులతో ,వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, గొడిసెల ప్రణీత్, గాజుల వినయ్, వంశీ ,అరవింద్ ,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం



**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్య నిర్వాహక వర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జిగా విచ్చేసిన వివిఆర్ చార్యులు మాట్లాడుతూ పెండింగ్ డిఏలను, పి ఆర్ సి ని ప్రకటించాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, 317 జీవో బాధితులను స్థానికత ఆధారంగా చేసుకుని వారి యొక్క సొంత జిల్లాలకు వెళ్లే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు గుడిబోయిన గోపికృష్ణ , మహిళా అధ్యక్షురాలు భోగ నవత, ఉపాధ్యక్షులు రాగి సోమ నరసయ్య చారి, దంతాలపల్లి మండల అధ్యక్షులు బండ శ్రీనివాస్ రెడ్డి, తొర్రూరు మండల అధ్యక్షులు మేరుగు రమేష్ మొదలగువారు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సన్మానం

**ఎండపల్లి,డిసెంబర్08(ది క్రైమ్ న్యూస్ ):** అండర్ 19ఎస్ జి ఎఫ్ 68వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రనికి చెందిన పులి రూబీ రతన్,భూసరపు హానిక ఈ నెల 9వ తేదిన నారాయణఖేడ్ జిల్లా ముండిమల్ లో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఎండపల్లి గ్రామం తరుపున మాజీ వాలి బాల్ క్రీడాకారులు, అభిమానులు విద్యార్థులను అభినందించి శాలువ తో సత్కరించారు.అనంతరం మాట్లాడుతూ...ఎండపల్లి గ్రామం నుండి ఎంతో మంది జాతీయ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో ఎన్నో విజయాలు సాధించి బంగారు పథకాలు సాధించిన ఘనత మన గ్రామానికే దక్కిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడాకారులులను మన గ్రామం నుండి తయారుచేసి ఇంకా మరిన్ని అద్భుతమైన పథకాలు సాధించేల మన గ్రామం తరుపున అన్ని విధాలుగా ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఈ ఇద్దరు రాష్ట్ర స్థాయిలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



జగిత్యాల జిల్లా వాలీబాల్ సెక్రటరీ మారపల్లి కృష్ణారెడ్డి, సీనియర్ క్రీడాకారుడు కనుకుట్ల వెంకట్ రెడ్డి, మారపల్లి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అభి, మాజీ సర్పంచ్ అందుర్తి గంగాధర్, గడ్డం నంది రెడ్డి, బూరగడ్డ శ్రీనివాస్, ఇబ్రహీం, అశోక్ గౌడ్, దేవి రవీందర్, అనిల్, మొహమ్మద్ అఫ్సర్, మంతెన నర్సయ్య, లక్ష్మణ్, నస్పురి మల్లేశ్, దికొండ నారాయణ, సిలువేరి రవి, రఘు పోచయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు రాష్ట్ర మహిళా పరస్పర వినియోగదారుల సహకార సంఘం రాష్ట్ర డైరెక్టర్‌గా పర్వత సంధ్య రాణి సతీష్ కుమార్ ఎన్నిక



**కూకట్ పల్లి డిసెంబర్ 08 (ది క్రైమ్ న్యూస్):**
వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పుటం పూరషోత్తం రావుల సమక్షంలో జరిగిన, తెలంగాణా రాష్ట్ర మున్నూరుకాపు మహిళా పరస్పర వినియోగదారుల సహకార సంఘం సంస్థను స్థాపించి రాష్టం మొత్తం 33 జిల్లాలకు గాను 33 మంది డైరెక్టర్లను ప్రకటించిన సందర్భంగా, హైదరాబాద్ నుండి పర్వత సంధ్యా రాణి సతీష్ కుమార్ పటేల్ ని రాష్ట్ర డైరెక్టర్ గా ఎన్నుకున్న. సందర్భంగా పర్వత సంధ్యారాణి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర మున్నూరు కాపు మహిళా పరిస్పర సంఘం డైరెక్టర్ గా బాధ్యతలు అప్పగించినదుకు సహకార సంఘం అధ్యక్షులు పుటం పూరషోత్తం రావు, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లకి ప్రత్యేక ధన్యవాదములు. తెలుపుతూ ఇందుకు సహకరించిన శ్రేయోభిలాషీ, సేవా సంస్థ అధ్యక్షులు విష్ణు జగతి, దేవాదాయ శాఖ కమిషనర్ శీరంశెట్టి అన్నపూర్ణ లకి, మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత తో పాటు అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.



# కొండపల్కలలో 1997-98 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం కొండపల్కలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98వ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.అప్పటి ప్రధానోపాధ్యాయులు జగన్నాథ రావును ఎత్తుకుని ఉపాధ్యాయులను మేళ తాళాలతో వేదిక వద్దకు తిసుకెళ్ళి విద్యార్థులు తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు జగన్నాథ రావు ను,విద్య నేర్పిన గురువులు రాజిరెడ్డి, ఎల్లారెడ్డి, మల్లేశం, ప్రభాకర్, వెంగళరావు, మోహన్, సంజీవరావు లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జగన్నాథ రావు మాట్లాడుతూ.....ఇన్ని సంవత్సరాలు గడిచినా తనపై విద్యార్థులకు ఉన్న ప్రేమ అభిమానానికి , 27సంవత్సరాల అనంతరం విద్యార్థులంతా ఒకే చోట కలుసుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని, విద్యార్థులను గురువులు మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా కార్యక్రమానికి ఆహ్వానించడం ఎంతో గర్వంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు. నేటితో అంతం కాకుండా ప్రతినిత్యం ఈ ఆత్మీయ సమ్మేళనం ఉండాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులంతా హోదాను మరిచి అందరూ కలిసి అలనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపారు.

# మృతుల కుటుంబాలకు మోరపెల్లి రమణారెడ్డి ఆర్థికసాయం

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెంలో ఇటీవల మరణించిన దీకొండ రామకృష్ణ, లింగాల మల్లారెడ్డి కుటుంబాలను మాజీ సర్పంచ్ మోరపెల్లి సుస్మిత-రమణారెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు.రామకృష్ణ కుటుంబానికి మోరపెల్లి రమణారెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించగా కాంగ్రెస్ నాయకులంతా కలిసి మల్లారెడ్డి కుటుంబానికి 14వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మొగిలిపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు జొన్నగడ్డల లింగయ్య సీనియర్ నాయకులు నక్క మొండయ్య, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చిన్నబోయిన రవి, చిన్నబోయిన స్వామి, అబ్దుల్ రజాక్, యూత్ అధ్యక్షులు జక్కుల శ్రీనివాస్ సారంగపాణి, నాంచారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

సోమవారం, డిసెంబర్ 09, 2024 | సంపుటి - 20 | సంచిక 70 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.







## తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ భారీగా తరలిరావాలి

### మహేష్ కుమార్ గౌడ్



**పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

హైదరాబాద్: సచివాలయంలో సోమవారం సాయంత్రం తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ అనంతరం జరిగే సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఆదివారం మహేశ్‌కుమార్ గౌడ్

5లో

## ఏడాది పాలన.. ఎడతెగని వంచన

- కాంగ్రెస్ పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్
- ఛార్జ్‌షీట్ విడుదల చేస్తూ బిఆర్ఎస్
- అగ్రనేత హరీశ్‌రావు వ్యాఖ్యలు




5లో

హైదరాబాద్ : కాంగ్రెస్ పాలన సమస్తం.. ప్రజాపీడన పరాయణత్వం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ త న్నీరు హరీష్‌రావు అన్నారు. ప్రజాస్వామ్య పాలన అని, భావ ప్రకటనా స్వేచ్ఛ అని, నిరసన తెలిపే హక్కులను కాపాడుతామని అభయహస్తం

## త్వరలో ఇంటింటికి

# టి ఫైబర్ కనెక్టివిటీ

### టి ఫైబర్ సేవలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

### మరిన్ని సేవలతో మీ సేవ మొబైల్ యాప్

### రాష్ట్రంలో పెట్టుబడులకు ఒప్పందాలు

రాష్ట్రంలో ఇంటింటికి ఇంటర్‌నెట్ సేవలను తక్కువ ధరలకు అందించేందు ఉద్దేశించిన టి ఫైబర్ కనెక్టివిటీ త్వరలోనే అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలో ఎంపిక చేసిన మూడు జిల్లాల్లోని ఒక్కో గ్రామంలో టి ఫైబర్ సేవలను మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సేవలను పరిగణలోకి తీసుకొని త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా టి ఫైబర్ సేవలను అందుబాటు లోకి తేనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.



హైదరాబాద్ : ప్రజా పాలన, ప్రజా విజయోత్స వాల్లో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి పలు సంస్థలతో మంత్రి సమక్షంలో ఎంఓయులు జరిగాయి. టి ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టీవీ వినియోగించుకోవచ్చని మంత్రి చెప్పారు. టి ఫైబర్ ద్వారా శ్రీరాంపూర్ వాసులతో మంత్రి మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్, సంగారెడ్డి జిల్లా సంఘంపేట, నారాయణపేట్ జిల్లా మద్దూరు గ్రామాల్లో టీ ఫైబర్ నెట్ సర్వీసులు అందుబాటులో వచ్చాయన్నారు. టీ–ఫైబర్ కోసం కొన్ని ప్రాంతాల్లో అటవీ శాఖ అనుమతులు రావాల్సి ఉందని మంత్రి తెలిపారు. అభివృద్ధి కేవలం హైదరాబాద్ వరకు మాత్రమే పరిమితం కాదని ముఖ్య మంత్రి అన్నారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యాన్ని కూడా బయటకు తీసుకువచ్చేలా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఉపాధి పెంచే ప్రతి పరిశ్రమ మాకు ముఖ్యమని మంత్రి తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఎక్కువ మందికి ఉపాధి క ల్పిస్తామన్నారు. అందుకే కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీ తీసుకువచ్చామన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలకు గత పదేళ్లుగా దాదాపుగా 4 వేల కోట్లు ఇన్సెంటివ్స్ ఇవ్వలేదని మంత్రి తెలిపారు. దశల వారిగా ఇన్సెంటివ్స్ ఇస్తామని చెప్పారు. 5లో



## తెలంగాణ అస్థిత్వంపైనే కాంగ్రెస్ ప్రభుత్వ దాడి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

**కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచితంగా.. బాధ్యతా రాహిత్యం, చరిత్ర, ఉద్యమంపై అవగాహన లేకుండా ఇవాళ తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చేస్తానంటూ తెలంగాణ అస్థిత్వంపై దాడి చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు ఈ విషయంలో విపరీతమైన ఏవేదన ఉందని.. వారి ఆవేదన బీఆర్ఎస్ పార్టీ గొంతుకై నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన పనిని కూడా శాసనసభ, మండలిలో నిలదీస్తామన్నారు.**

హైదరాబాద్ : తెలంగాణ ప్రజల తరఫున సూటిగా ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, రాష్ట్రాన్ని ఒక వైపు సంక్షోభంలో నెట్టిందని.. మరో వైపు గ్రామ పంచాయతీల్లో సంక్షోభ పరిస్థితులు తీసుకు వచ్చిందని ఆరోపించారు. గ్రామాల్లో కనీసం పిచికారీ చేసేందుకు పైసలు ఇచ్చేవారు లేరని.. ఇవాళ సర్పంచులు కూడా లేరన్నారు. తాజామాజీ సర్పంచులకు బిల్లులు ఇచ్చే దిక్కు లేదన్నారు. ఉన్న సెక్రెటరీలకు సైతం డబ్బులు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదన్నారు. చక్కగా కార్యక్రమాలు నడిచి.. దేశంలోనే అత్యుత్తమ గ్రామాలు ఎక్కడున్నాయంటే.. తెలంగాణలోనే ఉన్నాయనే విధంగా పంచాయతీ రాజ్ శాఖను బీఆర్ఎస్ నడిపించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఆలోచన విధానాన్ని కాంగ్రెస్‌ను నాశనం చేస్తున్నదని ధ్వజమెత్తారు.

మిగతా 5లో

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం..

### కాంగ్రెస్‌పై మండిపడ్డ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్ :

తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వమని.. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? అంటూ బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో.. సభలో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన ఆదివారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడంపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని నిలదీశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభ సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. అంశాలవారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలన్నారు. రైతుబంధు తెచ్చిన ఉద్దేశం, ప్రయోజనాలు వివరించాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందన్నారు. గురుకులాలు, విద్యారంగంలో వైఫల్యాలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని.. నిర్బంధ పాలన గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తి చూపాలన్నారు. 5లో

# యాంటీ డ్రోన్ విభాగంతో శత్రు దుర్భేద్యంగా సరిహద్దులు


### కేంద్ర హోం మంత్రి అమిత్‌షా



రాజస్థాన్‌లోని జోథ్‌పూర్‌లో ఆదివారంనాడు జరిగిన బీఎస్ఎఫ్ 60వ ఫౌండేషన్ పెరేడ్‌లో హోం మంత్రి పాల్గొన్నారు. డ్రోన్ల వల్ల తలెత్తుతున్న ముప్పు, ముఖ్యంగా భారత-పాకిస్థాన్ సరిహద్దుల వెంబడి డ్లోన్ల అనుమానాస్పద కదిలకలను ప్రధానంగా ప్రస్తావించారు.

జోథ్‌పూర్: మానవరహిత వైమానిక విమానాల వల్ల పెరుగుతున్న ముప్పును సమర్థవంతంగా తిప్పికొట్టి, సరిహద్దుల్లో భద్రతను పెంచేందుకు సమగ్ర డ్రోన్ నిరోధక విభాగాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. రాజస్థాన్‌లోని జోథ్‌పూర్‌లో ఆదివారంనాడు జరిగిన బీఎస్ఎఫ్ 60వ ఫౌండేషన్ పెరేడ్‌లో హోం మంత్రి పాల్గొన్నారు. డ్రోన్ల వల్ల తలెత్తుతున్న ముప్పు, ముఖ్యంగా భారత–పాకిస్థాన్ సరిహద్దుల వెంబడి డ్లోన్ల అనుమానాస్పద కదిలకలను ప్రధానంగా ఆయన ప్రస్తావిస్తూ, డ్రోన్ల అనుమానాస్పద కదలికలు భద్రతా దళాలకు సవాళ్లు విసురుతున్నందున దీనిని సమర్థవంగా ప్రభుత్వం ఎదుర్కొంటుందని చెప్పారు. లేజర్‌తో కూడిన యాంట్రీ డ్రోన్ గన్ మౌంటెడ్ మెకానిజం ప్రాథమికంగా మంచి ఫలితాలను ఇచ్చినట్టు అమిత్‌షా తెలిపారు. ఈ మెకానిజం ద్వారా పంజాబ్ సరిహద్దుల్లో ప్రత్యర్థి డ్రోన్ల కదలికలను గుర్తించి, కూల్చివేసిన కేసులు 3 శాతం నుంచి 55 శాతానికి పెరిగాయని చెప్పారు. 2023లో సుమారు 110 డ్రోన్లను మధ్యలోనే అడ్డుకోగా, ఈ ఏడాదిలోనే 260కి పైగా డ్రోన్లను అడ్డుకున్నామని, వీటిల్లో అత్యధికంగా డ్రోన్లు అక్రమంగా ఆయుధాలు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు ఉద్దేశించినవేనని తెలిపారు. 5లో

## నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



హైదరాబాద్ : ఎయిర్ షో అనంతరం సచివాలయంలో విగ్రహావిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లను సిఎం రేవంత్ రెడ్డి సహా మంత్రుల బృందం పరిశీలించింది. సచివాలయంలో పర్యటించిన సిఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై అధికారులను ఆరా తీశారు. ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. 5లో

# పదేళ్ల పాలనలో వందేళ్ల దోపిడీ



- బిఆర్ఎస్‌కు ఏడాది క్రితమే ప్రజానీకం ఛార్జ్‌షీట్
- ప్రజాస్వామ్య భారతంలో ఆధునిక తుగ్లక్‌కు మంచి ఉదాహరణ కెసిఆర్ ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే
- నూతన రెవెన్యూ బిల్లు త్వరలో గ్రామానికో రెవెన్యూ ఉద్యోగి నియామకానికి కార్యాచరణ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై సిఎంతో మాట్లాడి త్వరలో నిర్ణయం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై ఏడాది క్రితమే తెలంగాణ ప్రజానీకం వారికి చార్జ్‌షీట్ ఇచ్చిందని రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మాజీమంత్రి హరీష్ రావుకు ఇంకా కూడా జ్ఞానోదయం కాకపోవడం విచారకరమని ఆయన తెలిపారు. వారి వాలకం దొంగే దొంగ అన్నట్లుగా ఉందని, పదేండ్ల పాలనలో వందేండ్లకు సరిపడా దోపిడీ చేసినవారే ఇవాళ చార్జ్‌షీట్ అంటున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. రెవెన్యూ శాఖలో జరిగిన ఏడాది ప్రగతికి సంబంధించిన పలు అంశాల గురించి మంత్రి పొంగులేటి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.**

హైదరాబాద్: బిఆర్ఎస్ చార్జ్‌షీట్, తుగ్లక్ పాలనపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులను పార్టీ కార్యకర్తలుగా వాడుకోవడం, ప్రతిపక్షాల ఫోన్లు ట్యాప్ చేయించడం, డబ్బు మూటలు పట్టుకొచ్చిన వారిని తప్ప ఎవరినీ కలవక పోవడం, ప్రజలు నోరు తెరవకుండా ధర్నాచౌక్ లను ఎత్తేయడం, ఎమ్మెల్యేలను మంత్రులను కలవకపోవడం, భారత రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన స్వేచ్ఛను గత బిఆర్ఎస్ ప్రభుత్వం హరించి వేసిందని ఆయన ఆరోపించారు. ప్రశ్నించిన ప్రతివారిని పార్టీ నుంచి పోలీసుల నుంచి బెదిరించారని ఆయన అన్నారు. ఫాంహౌస్ నుంచి పాలన చేసిన వారిది తుగ్లక్ పాలననా ? సచివాలయం నుంచి ప్రజాపాలన నిర్వహిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న తమది 5లో

# సంపాదకీయం

## కేసుల్లో జాప్యం..తీర్పుల అమలులో నిర్లక్ష్యం !

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. ఇటీవల మన ఐపిసి స్థానంలో కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు,కొత్తకొత్త మోసాలు, ఐటి,ఆన్‌లైన్ మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాలను మార్పు చేసుకోవాల్సి ఉంది. కోల్‌కతా ఆస్పత్రిలో డాక్టర్ హత్యాచారం తరవాత అనేక ఘటనలు మళ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నా ఇంతవరకు అసలు దోషులను పట్టుకోలేదు. మన పోలీస్ వ్యవస్థ పక్కాగా లేదనడానికి ఇదే నిదర్శనం. ఇకపోతే లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. బెయిల్ రాకుండా నేతలను జైలుకు పంపిస్తున్నారు. అలాగే నేతల అవినీతి పైనా విచారణ సాగడం లేదు.సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. అంబేడ్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. రాజ్యాంగాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని నాయకులు రాజ్యమేలుతున్నారు. అవినీతికి పాల్పడ్డా పెద్దగా శిక్షలు పడడం లేదు. నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసులను నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థ లో సమూల మార్పులు జరగాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. అప్పుడే ప్రజలకు కూడా ఏం జరుగుతుందో తెలుస్తుంది. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తులతో కమిటీలు వేసి వారి సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణీత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా చట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసు, లిక్కర్ కేసు, జగన్ అవినీతి కేసులు ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మనదేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయవ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి. నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. స్థానికంగగా న్యాయస్థానాలను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయ వ్యవస్థ, ప్రొసీడింగ్స్ ఇంకా ఆంగ్లేయులనాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్ట మైన న్యాయ చట్టాలను రూపొందిం చాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయ వ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. కోల్‌కతా అత్యాచార కేసులో సత్వర విచారన పూర్తి చేసి దోషులను బహిరంగంగా ఉరితీస్తే తప్ప ప్రజల్లో మార్పు రాదు. మహిళలకు భద్రత దక్కదు.

# బిఆర్ఎస్ పాపాల చిట్టాలో సిఎంఆర్ఎఫ్



### చికిత్సలు..రోగులు లేకుండానే నిధులు కాజేత
### తీగ లాగితే కదులుతున్న నేతల డొంక

హైదరాబాద్ : గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన పాపాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. కొన్ని సమస్యలను బిఆర్ఎస్ నేతలు స్వయంగా తెలియ చేసి తమ పాపాలను తామే బయటపెట్టు కుంటున్నారు. కెటిఆర్, హరీష్ రావులు లేవనెత్తుతున్న సమస్యలన్నీ కొత్తగా వచ్చినవి కావు. వారు ప్రస్తావించే అంశాలన్నీ పదేళ్లుగా వారి పాలనలో ఉన్నవే. స్కూళ్లల్లో టీచర్ల కొరత, స్కూళ్లు మూసివేత, ఆస్పత్రులు ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ బిఆర్ఎస్ పాపాలకి ఉదాహరణలుగా చెప్పుకోవాలి. తాజాగా రాష్ట్రంలో వెలుగులోకి వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి సిఎంఆర్ఎఫ్ స్కామ్ కూడా ఇందులో ఒకటి. తాజాగా ప్రభుత్వం దృష్టి పెట్టడంతో కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాకం బట్టబయలైంది. రోగులకు చికిత్స అందించ కుండానే నకిలీ బిల్లులతో సిఎంఆర్ఎఫ్ నిధులు కొట్టేసి మోసాలకు పాల్పడ్డట్లు తాజాగా సిఐడి గుర్తించింది. ఈ మేరకు ప్రజల సొమ్మును లూటీ చేసిన ఆసుపత్రులపై కేసులు నమోదు చేసిం ది. హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, కరీం నగర్, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోని మొత్తం 28 ప్రైవేటు ఆసుపత్రులపై ఆరు కేసులను సిఐడి బుక్ చేసింది. గతేడాది ఏప్రిల్‌కు ముందు ఆసుపత్రులు ఈ దందాను నిర్వహించినట్లు ఎఫ్ఐఆర్‌లో సిఐడి వెల్లడించింది. నకిలీ బిల్లులతో ప్రైవేటు ఆసుపత్రులు ముఖ్యమంత్రి సహాయనిధి డ బ్బులను దుర్వినియోగం చేస్తున్నాయనే ఆరోపణలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. ఇప్పుడు బయటపడుతున్న కుంభకోణాలపై కెటిఆర్, హరీష్ రావులు స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది కలిసి నిధులు దోచేశారని తన ఎఫ్ఐఆర్‌లో తెలిపింది. దీనిపై సచివాలయ రెవెన్యూ మంత్రిత్వ శాఖ సెక్షన్ ఆఫీసర్ డిఎస్ఎన్ మూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇందులో కొందరు రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నట్లు ఫిర్యాదులో పొందు పరిచారు. ఈ కుంభకోణంలో కొందరు బడా నాయ కులు సైతం ఉన్నట్లు తేలింది. దీనితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారు. విచారణను సిఐడికి బదలాయించారు. రంగంలో దిగిన సీఐడీ అధికారులు తమ దర్యాప్తును ఉధృతం చేశారు. పలు ఆసుపత్రులపై ఈ ఎఫ్ఐ ఆర్‌లు నమోదవ్వడంతో సిఎం సహాయ నిధి జాబితా నుంచి తొలగించారు. ఇదిలా ఉండగా, ఈ కేసులో గతంలోనే మాజీ మంత్రి, ప్రస్తుత బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్ రావు వద్ద ఎంట్రీ ఆపరటర్‌గా పని చేసే వ్యక్తిపై సైతం కేసు నమోదైంది. కరుణ శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఐఎస్ సదన్ ఎక్స్ రోడ్, శ్రీ కృష్ణ హాస్పిటల్, సైదాబాద్, జనని హాస్పిటల్, సైదాబాద్, హిరణ్యా హాస్పిటల్, మీర్‌పేట్, డెల్టా హాస్పిటల్, హస్తినాపురం, శ్రీ రక్షా హాస్పిటల్, బిఎన్ రెడ్డి నగర్, ఎంఎంఎస్ హాస్పిటల్, సాగర్ రింగ్ రోడ్, ఎడిఆర్ఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, శారదానగర్,ఎంఎంవి ఇందిరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, శ్రీ సాయి తిరుమల హాస్పిటల్, బైరామల్ గూడ. ఖమ్మంలో : శ్రీ శ్రీకర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, గ్లోబల్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, డా. జె.ఆర్.ప్రసాద్ హాస్పిటల్, శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, వైష్ణవి హాస్పిటల్, సుజాత హాస్పిటల్, న్యూ అమృత హాస్పిటల్, ఆరెంజ్ హాస్పిటల్, మెగశ్రీ హాస్పిటల్, బోనకల్. నల్గొండలో : నవీనా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మిర్యాలగూడ, మహేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మిర్యాలగూడ, అమ్మ హాస్పిటల్, రైల్వే స్టేషన్ రోడ్. కరీంనగర్‌లో : సప్తగిరి ఆసుపత్రి, జమ్మికుంట, శ్రీ సాయి ఆసుపత్రి, పెద్దపల్లి. వరంగల్ లో : రోహిణి మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్., హనుమకొండ. మహబూబాబాద్‌లో: శ్రీ సంజీవిని హాస్పిటల్, సిద్దార్థ హాస్పిటల్. వివరాలు వెల్లడయ్యాయి. వీటి వెనక బిఆర్ఎస్ నేతల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది.

# చెరిగిపోతుందా ఆ చరిత్ర?


హిమాలయ పర్వతాన్ని చూసినప్పుడు ప్రవరాఖ్యుని స్పందనను అల్లసాని పెద్దన 'అటజని కాంచె' పద్యంలో అద్భుతంగా వర్ణించారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూసినప్పుడు కూడా అదే అనుభూతి కలుగుతుంది. ఎందుకంటే, ఆయన వ్యక్తిత్వం హిమాలయ శిఖరం అంతటి మహోన్నతమైనది. తెలంగాణ ప్రజల మనసులో కేసీఆర్ స్థానం అత్యున్నతమైనది. అంతేకానీ, ఎవరో వచ్చి చెరిపేస్తాం.. చింపేస్తామంటే చెరిగిపోయేది కాదు కేసీఆర్ చరిత్ర. హిమాలయాల్లో మంచు నిత్యం కరుగుతూనే ఉంటుంది. అంతమాత్రాన హిమాలయ పర్వతం మాయమవుతుందా? అట్లాగే కేసీఆర్ ఆనవాళ్లు కూడా చెరిగిపోవు. చెరిపేస్తామంటూ కొందరు చెలరేగిపోతున్నారంటే అది వారి మూర?త్వమే. కేసీఆర్ అనేక పుస్తకాలు చదవడమే కాదు, ఆయనే స్వయంగా తెలంగాణ రాష్ట్రానికి ఓ పుస్తకం అయ్యారు. ఆయనపై వందలాది మంది కవులు, రచయితలు వేలకొద్దీ పుస్తకాలు రాశారు. ఆయన చేసిన మంచి పనుల మీదా పుస్తకాలు అచ్చయ్యాయి. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన విజన్‌ను ఎవరూ అందుకోలేరు. 'సన్ ఆఫ్ ది సాయిల్' అని గోసుల శ్రీనివాస్, 'తెలంగాణ వనమాలి' అని జూలూరు గౌరీశంకర్ వంటి రచయితలు రాసిన పుస్తకాలు తెలంగాణకు కేసీఆర్ సాధించిపెట్టిన కీర్తికి అంకితమిచ్చిన అతి చిన్న బహుమానాలు మాత్రమే. అంతేకాదు, తెలంగాణ బాగు కోసం కేసీఆర్ చేసిన కృషికి, సుపరిపాలనకు జ్వాలా నరసింహారావు అక్షర రూపమిచ్చారు. 'కేసీఆర్ ప్రగతి ప్రాంగణం' అని బొట్ల మహర్షి అద్భుతంగా వర్ణించారు. ఇక నెర్రెలిచ్చిన బీడులకు గోదావరి పరవళ్లు పెట్టిన తీరును శ్రీధర్‌రావు దేశ్‌పాండే 'కాళేశ్వరం ప్రాజెక్టు-తెలంగాణ ప్రగతి రథం' అంటూ ప్రపంచానికి చూపించారు. 'నాయకుడు.. ఒక సామాన్యుడి విజయ ప్రస్థానం' అంటూ మీడియా ఫ్యాక్టరీ ఆయనలోని నాయకత్వ లక్షణాలను, తెలంగాణ కోసం పోరాడిన విధానాన్ని అద్భుతంగా కండ్లకు కట్టింది. ఇవే కాదు, 'కేసీఆర్.. ది ఆర్ట్ ఆఫ్ పాలిటిక్స్' అంటూ చిమ్మని మనోహర్ ఒక అద్భుతాన్ని ఆవిష్కరించారు. వ్యక్తిగా, ఉద్యమకారుడిగా, వ్యూహకర్తగా, పాలనాదక్షుడిగా%ౌ% ఇలా కేసీఆర్‌లోని అన్ని కోణాలను కండ్లకు కట్టారు. కేసీఆర్‌పై పద్మశ్రీ శ్రీభాష్యం విజయసారథి సంస్కృతంలో పుస్తకం రాయడం విశేషం. కేసీఆర్ పేరిట ఇలా ఎన్నో, ఎన్నెన్నో పుస్తకాలు వచ్చాయి. కానీ, కేసీఆర్ పేరుందనే ఒకే ఒక్క కారణంతో బడి పిల్లలకు ఇవ్వాల్సిన లక్షల పుస్తకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చింపివేయడం ఆయన కురచ బుద్ధికి నిదర్శనం. ఆ ఒక్క పుస్తకంలో కొన్ని పేజీలు చింపినంత మాత్రాన కేసీఆర్ పేరు కనిపించకుండా పోతుందా? ఆ బడి పిల్లల మనసుల్లో, వారి అమ్మానాన్నల హృదయాల్లో కేసీఆర్ వేసిన ముద్ర చెరిగిపోతుందా? బాగైన బడుల్లో.. దేశానికే గుర్తింపు తెచ్చిపెట్టిన గురుకులాల్లో కేసీఆర్ కనిపించకుండా ఉంటారా? పుస్తకాలు అందరూ చదువుతారు. కానీ, పుస్తకాలు కొందరే రాస్తారు. కానీ, పుస్తకమయ్యే వారు చాలా అరుదుగా ఉంటారు. వారు లెక్కలేనన్ని పుస్తకాలకు రచనా వస్తువు అవుతారు. లక్షలాది మెదళ్లకు పదును పెడతారు. భావితరాలకు బాట వేసినవారవుతారు. చరిత్రకారులుగా.. చరిత్ర సృష్టించినవారిగా చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి అరుదైన, అద్భుతమైన మనీషి కేసీఆర్. కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి దీక్ష చేసినా.. సాన పట్టి తన మాటలను తూటాల్లా పేల్చినా.. అదంతా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, తెలంగాణ బాగు కోసమే. ఆయన ఎన్నడూ తుపాకీ పట్టలేదు. కానీ, తూటాల్లాంటి తన మాటలతో, మిస్సైల్‌ను మించిన శక్తివంతమైన తన మేధస్సుతో ఢిల్లీని గడగడలాడించారు. ఢిల్లీ గద్దెపై ఉన్నవారికి ముచ్చెమటలు పట్టించారు. కేసీఆర్ అంటే అందరిలాంటి రాజకీయ నాయకుడు కాదు. ఉద్యమం వేరు.. రాజకీయం వేరు అన్న స్పష్టతతో పనిచేసిన పరిపక్వత కలిగిన అధినాయకుడు. ఉద్యమంలో ఆగ్రహాన్ని చూపించారు. స్వరాష్ట్రం ఏర్పాటయ్యాక అంతకుమించిన ప్రణాళికతో, ఆలోచనతో అభివృద్ధిలో తెలంగాణను పరుగులు పెట్టించారు. అసలు సమస్య ఎక్కడ ఉంది? దానికి పరిష్కారం ఏమిటనేది ఆలోచించారు. అందుకే, అనతికాలంలోనే కరెంటు కష్టాలు తీర్చారు. నీళ్ల గోస లేకుండా చేశారు. అందుకే, తెలంగాణ పచ్చబడింది. ఏటికేడు వరి దిగుబడిలో కొత్త రికార్డులు సృష్టిస్తున్నది.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

హైదరాబాద్ : కుటుంబ తగాదాలు, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఓ వ్యక్తి క్షణికావేశంలో కుటుంబసభ్యులు చూస్తుండగానే ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మీర్‌పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లెలగూడ లలితానగర్ కాలనీలో నివసించే శీలం సురేష్ (37) అబిడ్స్‌లోని జనరల్ పోస్టాఫీసులో వ్యాన్‌డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా ఆర్థిక సమస్యలతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం దంపతుల మధ్య ఘర్షణ జరగగా, ఆవేశంలో బెడ్రూమ్‌లోకి వెళ్లిన సురేష్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. కుటుంబసభ్యులు కాపాడేలోపే మంటల్లో కాలిపోయాడు. గదిలోని ఫర్నిచర్‌కు మంటలు అంటుకొని దట్టమైన పొగ అలుముకుంది. సమాచారమందుకున్న పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలావుండగా వైద్య పరీక్షల నిమిత్తం కూతురిని వెంటబెట్టుకొని బైక్‌పై వెళు ండగా టెంపో ట్రావెల్ మినీ బస్సు మృత్యువు రూపంలో దూసుకొచ్చింది. ఈ ఘటనలో కూతురు దుర్మరణం పాలుకాగా, తండ్రికి గాయాలయ్యాయి. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగర శివారు చెంగిచెర్లకు చెందిన శంకరరావు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎస్పీఎఫ్)లో ఎస్ఐ. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొద్దిరోజులుగా తనకు అనారోగ్యంగా ఉండడంతో ఎర్రమంజిల్ ఏఐజీ ఆస్పత్రిలో ఎండోస్కోపీ పరీక్ష కోసం సోమవారం కూతురు ప్రసన్న(25)తో కలిసి బైక్‌పై బయలుదేరాడు. బేగంపేట మెట్రోస్టేషన్ సమీపంలోకి రాగానే వెనుక నుంచి వేగంగా వచ్చిన టెంపో ట్రావెల్ మినీ బస్సు వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. పోలీసులు టెంపో ట్రావెల్స్ డ్రైవర్ సతీశ్‌ను అరెస్టు చేశారు.

## అనుభవమే అసలు గురువు!

తిరుమల : అనుభవమే మనకు అతిపెద్ద గురువు. అది ఒక్కటే మంచీ చెడూ రెండూ తెలియ చేస్తుంది. ఏది చేయాలో చేయకూడదో మన అంతరాత్మ చెబుతూనే ఉంటుంది. మనం సంతరించు కొన్న వయసును, పరిణతిని సాధించిన మనసును- కాగి చల్లారిన పాలతో పోల్చి చెబుతారు. నిప్పు సెగకు తట్టుకొని, చక్కగా మరిగి నెమ్మదిగా చల్లారిన పాలపై మీగడ చిక్కగా పేరుకొంటుంది. అలాగే జీవితంలోని ఆటుపోట్లకు ఎదురీది, ఎన్నో అపజయాలను ఎదుర్కొని సాధించిన అమూల్యమైన అనుభవం వయసుపై దట్టంగా పేరుకొంటుంది. ఎదురుదెబ్బలు తిన్న వయసే పెద్దరికాన్ని సంతరించుకొంటుంది. దాన్ని 'గడితేరడం' అంటారు. అది అందరి విషయంలో జరగదు. కొందరినే పెద్దరికం వరిస్తుంది. తక్కినవారిని ముసలితనం ఆవరిస్తుంది. పెద్దరికం మల్లెపొదలపై ఆరేసిన పట్టుబట్ట లాంటిది. దులిపితే చాలు, పరిమళం గుప్పుమంటుంది. వారిని కదిపితే చాలు, అనుభవం అబ్బురపరుస్తుంది. మరిగి మరిగి చల్లారిన పాల మాదిరే ఏళ్ల తరబడి మనసు కోపతాపాలతో కుతకుత ఉడికి, క్రమంగా అన్నిరకాల భావోద్వేగాలు చల్లారి, ప్రశాంతంగా చిక్కబడుతుంది. జీవనయానాన్ని ముగించేలోగా వృద్ధులందరూ ఆ తరహా పరిణతిని సాధించి తీరాలి. లేకుంటే ప్రయాణం చివరి భాగంలో చీకాకులు తప్పవు. మరగకాగిన పాలకు మజ్జిగచుక్క తోడయితే అది కమ్మని పెరుగవుతుంది. ఉప్పురాయి తగిలిస్తే విరిగిపోతాయి. ఈ నిజాలు తెలుసుకుని ముందుకు సాగితే జీవితం ఆనంతమయంగా సాగుతుంది.



ఆధ్యాత్మికం

# త్వరలో ఇంటింటికి టి ఫైబర్ కనెక్టివిటీ

రాష్ట్ర వ్యాప్తంగా 12 ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్స్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ప్రోగ్రెసివ్ ఐడియాస్ ను ప్రభుత్వంతో పంచుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. రాష్ట్రంలో ప్రగతిని ఆపాలని విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ లో తెలంగాణ నంబర్ వన్ గా ఉందన్నారు. వచ్చే నాలుగేళ్ళలో ఇండస్ట్రీస్ లోను నంబర్ వన్ గా నిలుస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మరిన్ని సేవలతో మీ సేవా మొబైల్ యాప్ మరిన్ని సేవలతో తయారు చేసిన మీ సేవ మొబైల్ యాప్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మొబైల్ లోనే మీ సేవ సర్వీసులు పొందేలా యాప్ రూపకల్పన చేశారు. మీ సేవలో మరో తొమ్మిది రకాల సర్వీసులను ప్రభుత్వం చేర్చినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్యాప్ సర్టిఫికెట్, సిటిజన్ నేమ్ చేంజ్, లోకల్ సర్టిఫికెట్, మైనారిటీ సర్టిఫికేట్, క్రిమిలేయర్, నాన్ క్రిమిలేయర్ సీనియర్ సిటిజెన్ మెంటెనెన్స్ వంటి తొమ్మిది రకాల అంశాలను కొత్తగా మీ సేవా మొబైల్ యాప్‌లో చేర్చి అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇన్ని రోజులు ఫిజికల్ గా వెళ్లి తీసుకునే అంశాలను ఇక నుంచి మీ సేవ నుంచే పొందే అవకాశం కల్పించామన్నారు. మీ సేవలో కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. మరోవైపు రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం మొబైల్ అప్లికేషన్ మంత్రి ప్రారంభించారు. పలు సంస్థల ఒప్పందాలు.. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో పలు సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. రూ. 7,592 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థల ప్రతినిధులు ఒప్పందాలు చేసుకున్నారు. లెన్స్ కార్ట్, ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జీస్ తదితర సంస్థల ప్రతినిధులతో పరిశ్రమల శాఖ ఎంఓయు చేసుకుంది. మంత్రి సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. లెన్స్ స్కార్ట్ హైదరాబాద్‌లో ఉత్పత్తులను ప్రారంభించనుంది. సీతారాంపూర్‌లో సోలార్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రీమియర్ ఎనర్జీ లిమిటెడ్ ఎంఓయూ కుదుర్చుకుంది. డిఫెన్స్ రంగంలో పెట్టుబడులకు ప్రభుత్వంతో ఆజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. అనంతరం మంత్రి మాట్లాడుతూ అన్ని విభాగాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేలా పని చేస్తున్నామని తెలిపారు. జవాబు దారి తనంతో మేమేం చేశామో చెప్పామని, ఏడాదిగా మేమేం చేశాం.. వచ్చే నాలుగేళ్ళు ఏం చేయబో తున్నామో విజయోత్సవాల ద్వారా చెప్తున్నా మన్నారు. యాప్ ద్వారా రైతులు త్వరంగా రుణాలను పొందేలా యాప్ తీసుకువచ్చా మన్నారు. డ్రగ్స్ నియంత్రణకు విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా మిత్రా యాప్ రూపొందించామని తెలిపారు.

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం..

ఫిబ్రవరి బహిరంగ సభలో సర్కార్ వైఖరిని ఎండగతామన్నారు. ఫిబ్రవరి తర్వాత పార్టీలో అన్ని కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు ఉంటుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తిని వివరించాలన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ భారీగా తరలిరావాలి

కాంగ్రెస్ నాయకులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డిసిసి అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్‌లతో ఈ జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ ఏడాదిలో కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో మంచి స్పందన ఉందని, మెజారిటీ ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఏడాది పాలనపై ప్రభుత్వం చేసిన సభలకు ప్రజలు లక్షలాదిగా తరలివచ్చారని ఆయన పేర్కొన్నారు. నేడు జరిగే ముగింపు ఉత్సవాలలో భాగంగా సచివాలయం వద్ద సాయంత్రం 4 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఉంటుందని, ఆ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పదేళ్ల పాలనలో వందేళ్ల దోపిడీ

ప్రత్యర్థి డ్రోన్ల ముప్పు రానున్న రోజుల్లో పెరిగే అవకాశాలున్న దృష్ట్యా డీఆర్‌డీఓ, రక్షణ, పరిశోధన సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్టు అమిత్‌షా తెలిపారు. త్వరలో సమగ్ర 'యాంటీ డ్రోన్ యూనిట్'ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇండియా–బంగ్లాదేశ్, ఇండియా–పాకస్థాన్ సరిహద్దులను శత్రుదుర్భేద్యం చేసేందుకు సమగ్ర సమీకృత నిర్వహణ వ్యవస్థ (సీబీబీఎంఎస్) పురోగతిలో ఉందన్నారు. ఉత్తరాది సరిహద్దు గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న 'వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రాం' (వీవీపీ)ను దేశంలోని అన్ని సరిహద్దు పల్లెలకు విస్తరిస్తామని తెలిపారు. కొత్తగా శిక్షణ తీసుకున్న 13,226 మందిని బీఎస్ఎఫ్‌లోకి తీసుకున్నామని, అదనంగా మరో 4000 మందిని రిక్రూట్ చేసేందుకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.

# పదేళ్ల పాలనలో వందేళ్ల దోపిడీ

తుగ్లక్ పాలననా ? అని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. ఎర్రవెల్లిని రాజధానిగా చేసుకుని, ఫాంహౌస్‌ను సెక్రటేరియట్ చేసుకుని ఎవరి మాటా వినకుండా ఒక రాష్ట్రాన్ని తన ఇష్టం వచ్చినట్లు పాలించిన వారిది తుగ్లక్ పాలనా కాదా? అని ఆయన అన్నారు. మోడ్రన్ తుగ్లక్ మాత్రం ప్రజాస్వామ్య భారతదేశంలో ఈ శతాబ్దానికి కెసిఆర్ ఒక్కరేనని, తుగ్లక్ అంటే ఎవరో మన తరాలకు తెలియదని, తుగ్లక్ అంటే ఇలా ఉంటాడని ఒక పెద్దాయన పదేళ్లపాటు ప్రజలకు సినిమా వేసి మరీ చూపించారని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. పదేళ్లు ప్రజల నెత్తిన టోపీ పెట్టిన అసలు సిసలు తుగ్లక్ మహారాజ్ కెసిఆర్ అని, ఆ టైటిల్ కు ఇప్పుడే కాదు మరో 50 ఏళ్ల వరకు కూడా ఎవరూ పోటీకి రారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెవెన్యూ శాఖలో పలు నిర్ణయాలను అమలు చేసి రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఒక వైపు ధరణి పోర్టల్ ప్రక్షాళనకు అవసరమైన చర్యలు చేపడుతూనే మరోవైపు ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఇంకోవైపు కొత్త రెవెన్యూ చట్ట రూపకల్పనకు శ్రీకారం చుట్టి కొలిక్కి తీసుకువచ్చామన్నారు. ఈ శాసనసభ సమావేశాల్లో కొత్త రెవెన్యూ చట్టం బిల్లును ప్రవేశపెట్టబోతున్నామని ఆయన తెలిపారు. అలాగే టెర్రాసిస్ అనే విదేశీ సంస్థ నుంచి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను తప్పించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన స్వదేశీ సంస్థ ఎన్ఐసికి అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. ధరణి వల్ల తరతరాలుగా తమ యజమాన్యంలో ఉన్న భూములపై సర్వ హక్కులు కోల్పోయారని మంత్రి పొంగులేటి తెలిపారు. భూముల వివరాలను ధరణి పోర్టల్ లో నమోదు చేసే సమయంలో జరిగిన లోపాలు, అక్రమాలు, అవకతవకల వల్ల లక్షలాది మంది రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని మంత్రి వాపోయారు. రైతులు తమ భూములను అమ్ముకోవడానికి, ఆ భూములపై బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికి రైతుల పడ్డ కష్టాలు వర్ణణాతీతమన్నారు. ఈ పరిస్థితుల్లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాన్యులకు రెవెన్యూ సేవలు అందేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రీకృతమై ఉన్న అధికారాలను వికేంద్రీకరించి, మండల స్థాయిలో తహసీల్దార్‌కు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలకు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్లు సమస్యలను పరిష్కరించే అధికారాన్ని అప్పగించామని మంత్రి తెలిపారు. ఒక్కప్పుడు ధరణీలో ఏ ఎంట్రీ మారినా ఎందుకు మారిందో తెలుసుకోవడానికి ధరణీ వెబ్‌సైట్‌లో కానీ, కాగితాలపైనా ఎలాంటి ఆధారం ఉండేది కాదని, కానీ, ఇప్పుడు ఈ విధానాన్ని మార్చి దరఖాస్తు వచ్చినప్పటి నుంచి సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రతిదానిని కంప్యూటర్‌లో ఉంచి ఎవరైనా, ఎప్పుడైనా చూసుకునేలా చేశామన్నారు. అప్పటి ప్రభుత్వంలో ఏ కారణం చెప్పకుండానే దరఖాస్తులను తిరస్కరించేవారని, కానీ, ఇప్పుడు దరఖాస్తు తిరస్కరించాల్సి వస్తే దరఖాస్తు దారునికి తిరస్కరణకు గల కారణాలు వివరిస్తూ ప్రతి దరఖాస్తుపై నివేదికను తప్పనిసరి చేశామన్నారు. దరణి దరఖాస్తుల పరిష్కారం ధరణి సమస్యల పరిష్కారానికి 2024 మార్చి 1 నుంచి 15 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించా మని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 2.46 లక్షల దరఖాస్తుల్లో పెండింగ్‌లో ఉండగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల దరఖాస్తులను పరిష్కరించామని మంత్రి తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సేవలు పునరుద్ధరణకు చర్యలు గత ప్రభుత్వం విఆర్ఓ, విఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ వ్యవస్థను పటిష్ట పరచడానికి రెవెన్యూ సేవల పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో 10,954 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఒక రెవెన్యూ ఉద్యోగిని నియమించడానికి కార్యాచరణను రూపొందించామన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామానికి పోయినా, ఏ తండాకు పోయినా ఇందిరమ్మ ఇళ్లే కనబడతాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలు ఒక వంతు అయితే, తాము కట్టించే ఇందిరమ్మ ఇళ్లు మరో వంతని ఆయన అన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో దశల వారీగా సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. మొదటి విడతలో భాగంగా ఈ ఏడాది నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో ఆ సమస్య పరిష్కారం అయ్యిందన్న లోపే కొత్త సమస్య వచ్చిందని దాని పరిష్కారానికి సీనియర్ జర్నలిస్టులతో మాట్లాడి సిఎం దృష్టికి తీసుకెళతానని ఆయన తెలిపారు.

# తెలంగాణ అస్థిత్వంపైనే కాంగ్రెస్ ప్రభుత్వ దాడి

ఈ విషయంలో ప్రజల తరఫున, తాజా మాజీ సర్పంచుల తరఫున వారి ఆవేదనను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. దళితబంధు కార్యక్రమం అమలు చేస్తే.. తాము రూ.12లక్షలు ఇస్తామని చెప్పారని.. అంబేద్కర్ అభయహస్తం పేరుతో ఇస్తామని చెప్పి సంవత్సరం దాటిందని.. ఇప్పటి వరకు రూపాయి విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, రైతుబంధులో రెండోవిడత డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు. ఈ విషయంలో రాష్ట్రంలోని దళితుల తరఫున బీఆర్ఎస్ కాంగ్రెస్ సర్కారును నిలదీస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సమస్యలున్నాయని.. అడ్డగోలు హామీలతో అధికారంలోకి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. 420 హామీలు మేనిఫెస్టోలో పెట్టి.. రకరకాల డిక్లరేషన్ల పేరిట.. బీసీ రిజర్వేషన్ల పేరుతో గద్దెనెక్కిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని, రూ.లక్ష కోట్ల బడ్జెట్ పెడతామని, సబ్ ప్లాన్ పెడతామని అరచేతిలో వైకుంఠం చూపించిందన్నారు. 420 హామీలు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై గొంతు విప్పుతామన్నారు. సుదీర్ఘంగా జరిగిన ఎల్పీ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ గొంతుకై.. శాసనసభ, మండలిలో మీ ఆవేదన, మీ ఆర్తిని అక్కడ వినిపిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# ఏడాది పాలన.. ఎడతెగని వంచన

మేనిఫెస్టో మొదటి పేజీ, మొదటి లైనులో కాంగ్రెస్ హా మీ ఇచ్చిందని గుర్తుచేశారు. సోనియమ్మ ఆరు గ్యారెంటీలు ఇస్తే.. తాను ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్య పాలన అందిస్తానన్న రేవంత్‌రెడ్డి చెప్పారని.. తీరా చూస్తే ఏడాది పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, అపహాస్యం పాలైందని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పా లన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్షం భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) 'ఏడాది పాలన–ఎడతెగని వంచన' పేరుతో రూపొందించిన ఛార్జ్‌షీట్‌ను తెలంగాణ భవన్‌లో ఆదివారం శాసనసమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, ఎంఎల్ఎలు సబితా ఇంద్రారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్ పలువురు నేతలతో కలిసి మాజీ మంత్రి హరీష్‌రావు విడుదల చేశారు.ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడు తూ.. కాంగ్రెస్ ఏడాది పాలనలో భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లిందని అన్నారు. నిరసన తెలిపే హక్కు లేదని.. నిరంకుశత్వమే మిగిలిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఎరుగని నిర్బంధ కాండను రుచి చూపిస్తున్నారని చెప్పారు. స్కూళ్ల ముందు, గురుకులాల ముందు పోలీసు పికెట్లు ఎన్నడన్న చూశామా..? అని ప్రశ్నించారు. ముఖ్యమ ంత్రి సొంతూరుకు ఎవరైనా వెళ్లాలంటే పోలీసు స్టేషన్‌లో అనుమతి పత్రాలు తీసుకోవాల్సిన దుర్మార్గాన్ని ఎన్నడన్నా విన్నామా..? కన్నామా..? అని అడిగారు. రేవంత్ రెడ్డి పాలన ప్రతికూల ఆలోచనలు, నిర్ణయాలతో ప్రారంభమైందని, ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత లేదని ఆక్షేపించారు. పదేళ్లలో కెసిఆర్ పెంచిన తెలంగాణ ప్రతిష్టను కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాదిలోనే దిగజార్చిందని, ఎడతెగని వేదనతో తిరోగమన రాష్ట్రంగా మార్చారని హరీష్ రావు ఆరోపించా రు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతికూల విధానాలతో రాష్ట్రం నష్ట పోయిందని, మార్పు అంటూ ఏదో ఆశించిన ప్రజలు హతాశులయ్యాని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, రాష్ట్ర అభివృద్ధి మసకబారిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అపరిపక్వత, అసమర్థత రాష్ట్రాన్ని దెబ్బతీశాయని ఆరోపించారు. పదేళ్ల కెసిఆర్ పాలన దేశానికి దిక్సూచి అయితే రేవంత్ చెప్పిన మార్పు దేశం ముందు నవ్వుల పాలైందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ఏడాది పాలన చిత్తశుద్ధి, స్థిరత్వం లేని పాలనగా అభివర్ణించారు. రేవంత్‌రెడ్డి కూల్చిన ఇళ్లు తప్ప ఏడాదిలో కట్టిన ఒక్క ఇల్లు కూడా లేదని ఆక్షేపించారు. పోలీసు కుటుంబాలను పోలీసులతో కొట్టించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పాలనను తిట్లు, కొట్లు, ఓట్లు, నోట్లుగా అభివర్ణించారు. ప్రజాదర్బార్‌కు సిఎం ఒక్క రోజు 5 నిమిషాలు మాత్రమే వెళ్లారని, సచివాలయంలో సిఎం ఉండే 6వ అంతస్తుకు ఎవరికీ అనుమతి లేదని, జర్నలిస్టులు వెళ్లాలన్నా తమ ఫోన్లు డిపాజిట్ చేసి వెళ్లాల్సిన పరిస్థితి తీసుకువచ్చారని అన్నారు.సిఎం మీడియాపై ఆంక్షలు విధించడంతోపాటు సోషల్ మీడియాపై కేసులు పెట్టించారని విమర్శించారు. రోడ్డు ఎక్కని వర్గం అంటూ లేదని పేర్కొన్నారు. ప్రశాంతతకు చిరునామాగా ఉన్న తెలంగాణలో నేడు అశాంతి, అలజడి నెలకొన్నదని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని, నేరాలు పెరిగిపోయాయని ఆరోపించారు. చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టమైందని పేర్కొన్నారు. గాంధీ భవన్ సూచనల ప్రకారం పోలీసులు పనిచేస్తున్నారని ఆరోపించారు. శాంతి భద్రతల వైఫల్యంతో పెట్టుబడులు పెట్టేవారు కూడా వెనక్కు పోతున్నారని ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కానీ, బస్సులు తగ్గించారని తెలిపారు. పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.4.5 లక్షల కోట్ల అప్పు చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాదిలోనే రూ.లక్ష కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. 1.53 లక్షల ఎకరాల పంట ఘనత అని గొప్పగా చెప్పుకుంటున్నారు 2014 ముందు ఎందుకు పండలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. కెసిఆర్ ఏం చేయకపోతేనే కోటి 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందా..? అని అడిగారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో శనివారం సిఎం ప్రారంభించిన మూడింటిలో ఒక్క పని అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందా..? అని అడిగారు. ఏడాదిలో పాలమూరు –రంగారెడ్డిలో తట్టెడు మట్టి కూడా ఎత్తని రేవంత్ రెడ్డికి పాలమూరు బిడ్డ అని చెప్పుకునే అర్హత లేదని పేర్కొన్నారు. తాము సవాల్ చేస్తే ఆగస్టు 15 వరకు అందరికీ రుణమాఫీ అన్న సిఎం రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా మోసం చేశారని హరీష్ రావు మండిపడ్డారు. దేవుళ్లను మోసం చేసినందుకే భూకంపం వచ్చిందని కొందరు అంటున్నారని వ్యాఖ్యానించారు. ఇప్పటికి కూడా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు. కెసిఆర్ చెప్పినట్లే రైతుబంధుకు రాంరాం అయిందని, బోనస్‌ను బోగస్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. నిరుద్యోగుల రెక్కల కష్టంతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి వారి రెక్కలు విరిచారని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి, 12 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 6 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్‌లో కాంగ్రెస్ వాళ్లకు మాత్రమే జాబులు కనిపిస్తున్నాయని చెప్పారు. అది జాబ్ లెస్ క్యాలెండర్ అని విమర్శించారు. గురుకులాలకు రేవంత్ పాలనలో గ్రహణం పట్టిందని అన్నారు. సిఎం తన నేరపూరిత నిర్లక్ష్యంతో రేవంత్ రెడ్డి తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చారని ఆరోపించారు. పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి నిధులు విడుదల చేయకపోవడం వతల్ల గ్రామాలు, పట్టణాలలో అపరిశుభ్రత నెలకొన్నదని, దాంతో వ్యాధులు ప్రబలుతున్నారని చెప్పారు. ఏడాది అయినా ఉద్యోగుల పిఆర్‌సికి దిక్కే లేదని అన్నారు. మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇండ్లు కూల్చారని, ఈ అంశంపై తమ పోరాటానికి తలొగ్గి ఇళ్లు కూల్చమని ప్రకటించారని తెలిపారు. కానీ కూలిన ఇళ్లకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణ పేరిట లంకె బిందెలు వెతుకుతున్నారన్నారు. తన వైఫల్యాలను ప్రతిపక్షాల కుట్ర అని రేవంత్ రెడ్డి దృష్టి మరలుస్తున్నారని ఆరోపించారు. సిఎం తన అజ్ఞానాన్ని బయటపెట్టుకొని ముఖ్యమంత్రి పదవిని నవ్వులపాలు చేస్తున్నారని హరీష్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తిట్లు చూస్తుంటే దుర్భాషా దురంధరుడుగా నామకరణం చేయవచ్చని హరీష్‌రావు పేర్కొన్నారు. కెసిఆర్ పాలనలో ఇరిగేషన్ పెరిగితే, రేవంత్ పాలనలో ఇరిటేషన్ పెరిగిందని అన్నారు. ఏడాది పాలన ఎడతెగని వేదనను మిగిల్చింది తప్ప ప్రజలకు మిగిలింది ఏమీ లేదని హరీష్ రావు ధ్వజమెత్తారు.

# సిరియాలో తిరుగుబాటు

### సిరియాకు వెళ్ళొద్దని భారత ప్రజలకు కేంద్రం హితవు

డమాస్కస్ : సిరియన్ ప్రభుత్వం ఆదివారం తెల్లవారు జామున పతనమైంది. మెరుపు వేగంతో దూసుకువచ్చిన తిరుగుబాటువాదులు రాజధాని డమాస్కస్‌పై ఆధిపత్యం సాధించారు. అస్సద్ కుటుంబం 50 ఏళ్లుగా ఉక్కు పిడికిలితో సాగించిన పాలన ముగియగా జన సమూహం వీధుల్లోకి వెల్లువలా వచ్చి వేడుకలు చేసుకోసాగారు. అధ్యక్షుడు బాషర్ అస్సద్ ప్రభుత్వాన్ని కూల్చివేశారని, ఖైదీలు అందరినీ విడుదల చేశారని తెలియజేస్తూ కొందరు వ్యక్తుల బృందం వీడియో ప్రకటనను సిరియన్ అధికార టెలివిజన్ ప్రసారం చేసింది. 'డమాస్కస్‌పై ఆధిపత్యానికి కార్యాచరణ విభాగం (ఒఆర్‌సిడి) గా పేర్కొంటున్న ప్రతిపక్ష గ్రూప్'స్వేచ్ఛాయుత సిరియన్ రాజ్యం' వ్యవస్థను పరిరక్షించవలసిందిగా తిరుగుబాటు యోధులు అందరికీ, పౌరులకు పిలుపు ఇచ్చిందని ఆ ప్రకటనను చదివిన వ్యక్తి తెలియజేశారు. అస్సద్ దేశం వీడి అజ్ఞాత ప్రదేశానికి వెళ్లిపోయారని, దేశవ్యాప్తంగా గణనీయ వేగంతో ముందుకు సాగి డమాస్కస్‌లోకి ప్రవేశించిన తిరుగుబాటువాదుల కన్నా ముందుగానే అస్సద్ పరారైనారని సిరియన్ ప్రతిపక్ష సమర పర్యవేక్షణ వి భాగం అధిపతి తెలిపిన కొన్ని గంటల తరువాత ఆ ప్రకటన వెలువడింది. లక్షలాది మంది ప్రజలను బలిగొన్న, యుద్ధానికి ముందునాటి 2.3 కోట్ల దేశ జనాభాలో సగం మందిని నిర్వాసితులను చేసిన. పలు విదేశీ శక్తులను రానిచ్చిన సుమారు 14 ఏళ్ల అంతర్యుద్ధం తరువాత అస్సద్ దేశంపై తన పట్టును కోల్పోయిన వేగానికి రాజధాని వాసుల్లో అనేక మంది దిగ్భ్రమ చెందారు. రాజధానిలో వేడుకల వెల్లువ.. డమాస్కస్‌లో క్రమంగా తెల్లవారుతుండగా, జనం నగరంలోని మసీదుల్లో ప్రార్థనలకు సమీకృతమై, కూడళ్లలో వేడుకలు చేసుకుంటూ, 'భగవంతుడు మహోన్నతుడు' అని నినదించారు. ప్రజలు అస్సద్ వ్యతిరేక నినాదాలు కూడా చేశారు, కారు హారన్లు మోగించారు. బహు శా భద్రత బలగాలు వదలివేసిన తుపాకులను యు వకులు చేతబూని గాలిలోకి కాల్పులు జరిపారు. వేడుకలకు దిగిన జనం రక్షణ మంత్రిత్వశాఖ కార్యాలయం ఉన్న నగర మధ్యంలోని ఉమయ్యాద్ కూడలిలో సమీకృతమయ్యారు. పురుషులు గాలిలోకి ఆనందంతో తుపాకులు కాల్చారు., అస్సద్ ప్రభుత్వం ముందునాటి, విప్లవకారులు ఆమోదించచిన మూడు నక్షత్రాల సిరియన్ ప తాకాన్ని కొందరు గాలిలో ఊపసాగారు. అక్కడికి కొన్ని కిలో మీటర్ల దూరంలో సిరియన్లు అధ్యక్ష ప్రాసాదాన్ని చుట్టుముట్టి, పదవీచ్యుతుడైన అధ్యక్షుని చిత్రపటాలను చించివేశారు. జవాన్లు, పోలీసు అధికారులు తమ స్థావరాలు వదలి పారిపోయారు. లూటర్లు రక్షణ మంత్రిత్వశాఖలోకి చొరబడ్డారు. అధ్యక్ష ప్రాసాదంలో కుటుంబాలు నడయాడుతుండడాన్ని డమాస్కస్ నుంచి వీడియోలు చూపాయి. వారిలో కొందరు కంచాలు, ఇతర గృహోపయోగ వస్తువులు తీసుకువెళ్లడం కనిపించింది.

# నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

సాయంత్రం ఆరు గంటలకు విగ్రహాన్ని సిఎం రేవత్ ఆవిష్కరించనున్నారు. అనంతరం డ్రోన్ షోతో పాటు బాణసంచా కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా చూడాలని, ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సిఎం సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంతో పాటు మంత్రులు, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రులకూ నాణ్యత గుర్తింపు

### ఉస్మానియా దవాఖానాకు పూర్వవైభవం

### వైద్యారోగ్యశాఖ మంత్రి రాజనరసింహ

హైదరాబాద్ : ప్రభుత్వ వైద్య సేవల్లో నాణ్యత ప్రమాణాలు పెంపొందించి ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహా తెలిపారు. ఇందుకోసం ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలపై అధ్యయనం చేసి, ఆయా రాష్ట్రాలలో అనుసరిస్తున్న విధానాలను మన రాష్ట్రంలో అమలు చేస్తాం. కార్పోరేట్, ప్రైవేట్ ఆసుపత్రులకే పరిమితమైన ఎన్ఎబీహెచ్ వంటి జాతీయ స్థాయి నాణ్యతా ప్రమాణాల గుర్తింపు ప్రభుత్వాసుపత్రులకు తీసుకువచ్చే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. ఆసుపత్రులు అపరిశుభ్రంగా ఉండటం వల్ల, ప్రతి రోజూ బెడ్ షీట్లు మార్చకపోవడం వల్ల ఇన్ఫెక్షన్లు సోకి ఇతర వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని, ఈ నేపథ్యంలో ఆసుపత్రుల్లో సరైన మౌళిక వసతులు, అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించి ఆసుపత్రులు పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు ఏమైనా సమస్యలు వస్తే సులువుగా ఫిర్యాదు చేసేలా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుపై ఆలోచిస్తామని వెల్లడించారు. టోల్ ఫ్రీ నెంబర్ ఆచరణ సాధ్యమా..? కాదా..? పరిశీలించి, ఏ రకంగా చేయాలో ఆలోచించి చర్యలు తీసుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మంత్రి దామోదర రాజనరసింహ 'మన తెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూ ముఖ్యంశాలు మంత్రి మాటల్లోనే ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వం బాధ్యత. రోగం వస్తే ఉచితంగా వైద్యం అందుతుందనే భరోసా ప్రజలకు కలగాలని, ఆ భరోసాను కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యం. అయితే గత పదేళ్లలో ప్రభుత్వాసుపత్రుల్లో అనుకున్న స్థాయిలో పడకలు, ఇతర వసతులు పెరగలేదు. కాబట్టి ప్రస్తుత అవసరాల మేరకు ఆసుపత్రుల్లో పడకలు, ఇతర మౌలిక వసతుల పెంపుపై దృష్టి సారించాం. ఆసుపత్రుల్లో ప్రస్తుతం నమోదవుతున్న ఔట్ పేషేంట్, ఇన్‌పేషెంట్ రోగుల సంఖ్యను ఎప్పటికప్పుడు పరిశీలించి, పెరిగిన ఓపీ, ఐపీకి అనుగుణంగా వైద్యులు, సిబ్బందిని పెంచడంతోపాటు ఇతర మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా మా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇక నుంచి ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది. ప్రస్తుతం ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న టెస్టులు చేసే మెషిన్లు సరిగ్గా పనిచేస్తున్నాయా..? లేదా..? ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం. వస్తున్న రోగులకు సరిపడా వైద్యులు, సిబ్బంది లేని ఆసుపత్రులలో రోగులు ఇబ్బంది పడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఈ సమస్యను అధిగమించడం కోసం ఆసుపత్రుల్లో మెడికల్ సర్వీసులు, డయాగ్నస్టిక్ సర్వీసులు, ఫార్మసీ సర్వీసులు, అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులు సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో ఎప్పటికప్పుడు ఆడిట్ నిర్వహిస్తున్నాం. ఆడిట్ నివేదిక ఆధారంగా మెషిన్లు రిపేర్ చేయడంతో పాటు మానవ వనరులు నియమిస్తున్నాం. అవసరాల మేరకు వైద్యులు, సిబ్బందిని సర్దుబాటు చేస్తున్నాం. రాబోయే పది సంవత్సరాలలో పరిస్థితులను అంచనా వేసి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం. పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు మరిన్ని ఆసుపత్రులు, వైద్యులు, సిబ్బంది పెరగాల్సిన అవసరం ఉంది. ఇది నిరంతరంగా జరగాలి. కానీ గత కొన్నేళ్లుగా జనాభాకు అనుగుణంగా ఆసుపత్రులు పెరగకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఈ సమస్యను పరిష్కరించడంపై మా ప్రభుత్వం దృష్టి సారించింది. అందులో భాగంగా గోషామహల్ లో ఉస్మానియా హాస్పిటల్ కొత్త భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నంది. మరో 15 రోజుల్లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తాం. గతంలో ఉన్న జనాభాకు అనుగుణంగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరిగింది. కానీ ప్రస్తుత జనాభాకు ఇప్పుడు ఉన్న ఆసుపత్రి, వైద్యులు, సిబ్బంది సరిపోవడం లేదు. అందుకే గోషామహల్‌లో సుమారు 32 ఎకరాల విస్తీర్ణంలో కొత్త ఉస్మానియా దవాఖాన నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రూ.2 వేల కోట్లతో సువిశాలమైన ఆస్పత్రి భవనాలు నిర్మించి, ప్రజలకు అందించబోతున్నాం. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గోషామహల్‌లో కొత్త ఆసుపత్రిని నిర్మించబోతున్నాం. గతంలో తెలంగాణకే తలమానికంగా ఉన్న ఉస్మానియా ఆసుపత్రికి మళ్లీ పూర్వ వైభవం తీసుకువస్తాం. ఉస్మానియా, గాంధీ, కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థుల కోసం కొత్త హాస్టల్ బిల్డింగ్స్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ భవనాల నిర్మాణం కోసం రూ.204.85 కోట్లను కేటాయించించాం. దీంతో పాటు నిర్మాణంలో ఉన్న సనత్‌నగర్, అల్వాల్, ఎల్‌బినగర్ టిమ్స్ ఆసుపత్రులను, నిమ్స్ ఆసుపత్రి కొత్త భవనం అందుబాటులో తీసుకువస్తాం. అలాగే వరంగల్‌లో రెండు వేల పడకల సామర్థంతో నిర్మిస్తున్న ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభిస్తాం. ఈ ఆసుపత్రుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరికొన్ని నెలల్లో ఈ ఆసుపత్రులు అందుబాటులోకి తీసుకువస్తాం.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



**ఇల్లందకుంట డిసెంబర్ 8 (ది క్రైమ్ న్యూస్) :** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 2003-04 సంవత్సరం లో పదవ తరగతి చదివిన విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో కలుసు కొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. నాటి పూర్వ విద్యార్థులందరూ ఒకచోట చేరడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని ఘనంగా సత్క రించి జ్ఞాపకలను అందజేశారు. 20 ఏళ్ల తర్వాత కూడా తమను గుర్తుంచుకొని సత్కరించడం ఎంతో సంతోషం కలిగి స్తుందని ఉపాధ్యాయులు అన్నారు. అనంతరం ఉపాధ్యా యుల చేత పూర్వ విద్యార్థులు మెమొంటో అందుకు న్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడానికి కృషిచేసిన నహీం పాషా, సురేష్,లను విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు మధునయ్య,లక్ష్మయ్య, జగన్మోహన్ రెడ్డి, , తిరుపతి, సర్వోత్తమ్ రెడ్డి, వేణు, శ్రీను ,పూర్వ విద్యార్థులు నహీం పాషా, సురేష్, సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేష్,గణపతి రాజు,రాములు, మహేందర్,స్వర్ణలత, మాలతి,రజిత,మమత పాల్గొన్నారు.

# నిరుపయోగంగా మారిన బస్సు షెల్టర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 08:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్మారక బస్టాండ్ నిరుపయో గంగా మారింది. 1997 ఏప్రిల్ 4న ఈ బస్టాండ్ ను అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్పీ ఎన్.వి సురేంద్రబాబు చేతుల మీదుగా ఈ బస్టాండ్ ను ప్రారంభించారు. అప్పుడు కమాన్ పూర్ ఎస్సైగా ఉన్న ఎం వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ బస్టాం డ్‌ను నిర్మించడం జరిగింది. కాగా ఈ బస్టాండ్ ప్రారంభోత్స వంలో గోదావరిఖని ఏ ఎస్ పి సందీప్ శాండిల్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అప్పటి ప్రజల సహకారంతో వెంకట రమణ శ్రమపడి ఈ పోలీసు స్మారక బస్సు షెల్టర్‌ను నిర్మిం చడం జరిగింది. ప్రస్తుతం అందులో ద్విచక్ర వాహనాలకు చెత్తాచెదాలని వేసేందుకు మాత్రమే పనికి వచ్చి నిరుపయో గంగా మారింది. దూర ప్రాంతాలకు వెళ్లే ద్విచక్ర వాహనదా రులు ఆ బస్టాండ్ లోపల పెట్టి యధావిధిగా గ్రామాలకు వెళ్లి వచ్చిన తర్వాత తీస్తున్నారు. ఈ గ్రామంలో నుండి వందలా దిమంది ప్రయాణికులు రోడ్డుపైనే నిల్చుండే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే షెల్టర్ ను తొలగించి బస్టాండ్ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

బస్టాండ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగకరంగా మారాలి

**- బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి శంకర్**



కమాన్ పూర్ గ్రామంలోని పాత బస్సు షెల్టర్ ను తొలగించి నూతన బస్సు షెల్టర్ ను నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడి నుండి వందలాదిమంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళు తుంటారు. వర్షాకాలంలో ఆ షెటర్లోకి పూర్తిగా నీరు చేరడంతో ప్రయాణికులు కూర్చోకుండా వీలు లేకుండా పోతుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు జోక్యం చేసుకొని బస్సు స్టాండ్ నిర్మించాలని కోరారు.

# రాజకీయ నాయకుల యాడ్స్ నిర్లక్ష్యం

**- విలేకరుల కృషిని అవమానపరుస్తున్న తీరు**

**- మీడియా లేకపోతే, మీరు ఉన్న మాటే ప్రజలకు ఎలా తెలుస్తుంది?**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 08:** డిసెంబర్ రాగానే ప్రతి విలేకరి తన సంస్థకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో, రాజకీయ నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటాడు. సంస్థకు ఆర్థిక స్థిరత్వం తెచ్చేందుకు వారు చేసే ఈ కృషిని, రాజకీయ నాయకులు తమ నిర్లక్ష్య ధోరణితో అవమానపరుస్తున్నారు.

తమ ప్రచారానికి ఫ్రీ సేవలు:

సంవత్సరమంతా, జర్నలిస్టులు రాజకీయ నాయకుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రభుత్వ ప్రాజెక్టులు వీటన్నింటినీ మీడియా ఎత్తిపొడుస్తుంది. కానీ డిసెంబర్ నెలలో యాడ్స్ కోసం అడిగితే, నాయకులు తమ స్వార్థమే ముందు పెట్టుకుని జర్నలిస్టుల్ని 'రేపు రా, మాపురా' అంటూ తిప్పడం మాత్రమే చేస్తారు.

నిర్లక్ష్యపు ధోరణి:

రాజకీయ నాయకులు పత్రికా స్వేచ్ఛను ఉపయోగించుకోవడంలో మాత్రం ముందుంటారు. కానీ, విలేకరుల నిస్వార్థ కృషికి గౌరవం ఇవ్వడం, సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో సహకరించడం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు. మేం సపోర్ట్ చేస్తాం అంటూ మాటలు చెబుతూ, ఆచరణలో మాత్రం తీరుతెన్నులు చూపడం లేదు.

యాడ్స్ కోసం విలేకరుల ఆరాటం:

ప్రతి విలేకరి డిసెంబర్ రాగానే యాడ్స్ కోసం తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం చూస్తుంటే, రాజకీయ నాయకుల తీరుపై కోపం కట్టలు తెంచుతుంది. సంస్థలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో నడుస్తున్న జర్నలిస్టులపై ఈ విధమైన వ్యవహారం సరైనదా?

నాయకులు తీరును మార్చుకోవాలి:


రాజకీయ నాయకులు జర్నలిస్టుల కృషిని గౌరవించకపోతే, అది మరింత నిరాశ కలిగించే అంశంగా మారుతుంది. మీరెందుకు ఉన్నారు? మీ ప్రచారానికి మీరు బతిమాలే మీడియాను చివరికి తిరస్కరిస్తారా? అనే ప్రశ్నలు వారిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. జర్నలిస్టుల హక్కులకు గౌరవం ఇవ్వడం, వారి కృషికి సరైన ప్రతిఫలం ఇవ్వడం రాజకీయ నాయకుల బాధ్యత. వైఖరిని మార్చుకోవడం రాజకీయ నాయకుల బాధ్యతగా ఉండాలి.

## జూలపల్లిలో మల్లికార్జున స్వామి

# శోభయాత్ర..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 08:** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో ఆదివారం పర్వతాల మల్లిఖార్జున స్వామి శోభ యాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది షట్టి వారాల్లో భాగంగా మల్లిఖార్జున స్వామి శోభ యాత్ర ఎలాబోయిన వంశీయులైన నిర్వాహకులు పల్లకిలో స్వమి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ప్రతిష్టించి స్వామి వారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లడం అన్నావాయితీగా వస్తున్న సంప్రదాయం. డోలు వాయిద్యాలా మధ్య ఒగ్గు కళాకారుల విన్యాసాలు, మహిళల కోలాట నృత్యాల నడుమ కన్నుల పండువగా శోభ యాత్ర కొనసాగింది. నిర్వాహకులు ఎలాబోయిన అమ్మక్క తిరుపతి ఇంటి నుండి మల్లిఖార్జున స్వామి ఆలయం వరకు కొనసాగింది. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆలయంలో పునః ప్రతిష్టించారు. ఈ శోభ యాత్రలో మల్లిఖార్జున స్వామిని గ్రామస్తులు దర్శించుకున్నారు. అలాగే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం వచ్చి స్వామివారిని పల్లకిని మోయడం జరిగింది. ప్రతి ఏడాది ఉగాదికి ముందు స్వామి వారి పల్లకి ఊరేగింపు ఆనవాయితీగా వస్తోంది. మహిళలు భారీ ఎత్తున మంగళ హారతులతో హాజరై పూజలు నిర్వహించారు.



# ఏడాది పాలనపై ప్రగతి నివేదికను విడుదల చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్(ది క్రైమ్ న్యూస్):** మానకొండూర్ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన ఏడాది కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వంలోని వివిధ శాఖల ద్వారా 360 కోట్ల 2 లక్షల 80వేల రూపాయల నిధులను మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఎల్.ఓ.సీల ద్వారా మానకొండూర్ కు రూ.63 లక్షలు, తిమ్మాపూర్ కు 34 లక్షల 65 వేలు, శంకరపట్నంకు 69 లక్షల 10వేలు, గన్నేరువరంకు 9లక్షల 50వేలు, బెజ్జంకికి 43 వేలు, ఇల్లంతకుంటకు 69లక్షల 28వేల రూపాయలు, ఇతర మండలాలకు 17లక్షల 50వేలు మొత్తం 3కోట్ల 6 లక్షల 5వేల రూపాయల నిధులు మంజూరు కాగా లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశామని,ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మానకొండూర్ కు1,60,85,500, తిమ్మాపూర్ కు 1,34,85,500, శంకరపట్నంకు 1,01,80,000, గన్నేరువరంకు 46,14,500, బెజ్జంకికి 46,14,500, ఇల్లంతకుంటకి 1,20,54,000, ఇతర మండలాలకు 1,20,54,000, మొత్తం నియోజకవర్గానికి 7కోట్ల 30 లక్షల 88వేల రూపాయలు మంజూరయ్యాయని .కళ్యాణలక్ష్మీ-షాదీ ముబారక్ ద్వారా మానకొండూర్ కు 1,71,19,836, తిమ్మాపూర్ కు1,14,13,224, శంకరపట్నంకు 74,08,854 గన్నేరువరంకు83,09,628, బెజ్జంకికి 50,05,800, ఇల్లంతకుంటకు 45,05,220మొత్తం నియోజకవర్గానికి 5కోట్ల 37 లక్షల 62వేల 292 రూపాయలు మంజూరయ్యాయని ఇవేకాక ఇతర నిధుల ద్వారా మానకొండూర్ కు 13,03,90,000, తిమ్మాపూర్ కు 7,61,50,000, శంకరపట్నంకు5,92,50,000 గన్నేరువరంకు 81,29,70,000,బెజ్జంకికి 7,51,75,000 ఇల్లంతకుంటకు7,72,25,000 మొత్తం నియోజకవర్గానికి 123 కోట్ల 11 లక్షల 60వేల రూపాయలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం యాదవులపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కోసం 220 కోట్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంబంధించి 81 కాంపోనెంట్స్ కు 79,26,000 రూపాయలు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు 58 పాఠశాలలకు 37,40,028 రూపాయులు మంజూరైనట్టు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## తూంకుంట ఆంక్షా రెడ్డిని సన్మానించిన ముక్కెర సతీష్



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముక్కెర సత్తీష్ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా గెలుపొందిన తూంకుంట ఆంక్షా రెడ్డిని ఆమె నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆంక్షారెడ్డి సత్తీష్ ను శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారపాక ప్రభాకర్, నూకల అభినయ్ ,కోరుకంటి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ మున్నూరు కాపు సంఘం నూతన ఎన్నికలు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయంలో మానకొండూరు గ్రామ మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు బైరిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘానికి ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షులుగా బొమ్మేల వరప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఆకుల రాజు, మార్కొండ రమేష్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం రవీందర్, కోశాధికారిగా కొట్టె వేణు, గౌరవ అధ్యక్షులుగా బైరిశెట్టి వెంకటరమణ, సంయుక్త కార్యదర్శిగా కొడారి సత్యంను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొగా కార్యవర్గ సభ్యులుగా పెంచాల లక్ష్మీనారాయణ, రోళ్ల చిన్న మల్లయ్య, దొగ్గలి శ్రీనివాస్, గడ్డం సంపత్, కొట్టె నరేష్, గోశెట్టి సత్యనారాయణ, కన్నెబత్తుల రఘు, ర్యాకం భాస్కర్, మామిడి రవీందర్, బండారు సంపత్ ను ఎన్నుకున్నారు.అనంతరం సంఘం సభ్యుడు జవ్వాజి రామకృష్ణ ఇటీవల మృతిచెందగా అతని మృతికి సంతాపంగా సభ్యులంతా 2నిముషాలు మౌనంపాటించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**జమ్మికుంట డిసెంబర్ 8 (ది క్రైమ్ న్యూస్)** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,బండి మీద వెళ్తున్నప్పుడు ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలని జమ్మికుంట ఎస్సై ఆరోగ్యం తెలిపారు.జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామములో సాయంత్రం సైబర్ క్రైమ్ మోసాలా పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేను సైతం కార్యక్రమంలో సోలార్ సీసీ కెమెరాల పట్ల ప్రజల మరింత బాధ్యతగా ముందుకు వెళ్లాలని, దాతలు సహకరించాలని,మంచి కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీసు అధికారులు జలీల్, సోని, బ్లూ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ ఆహారాలు పచ్చిగా తినడం కంటే నానబెట్టి తింటే ఎక్కువ పోషకాలు భర్తీ అవుతాయి







అనేక రకాల ఆహారాలు ఉన్నాయి, వాటిలో కొన్ని పచ్చిగా తింటే మరింత ప్రయోజనకరంగా ఉంటాయి, కొన్ని వండినవి మరియు మరికొన్ని గుర్తుంచుకోవాలి.

తినడానికి ముందు కొన్ని ఆహారాలు తినాలని మీరు తగినంత సలహాలను విన్నారా? ఎందుకంటే రాత్రిపూట నానబెట్టిన తర్వాత కొన్ని ఆహారాలు ఆరోగ్యకరంగా మారుతాయి. గుర్తుచేసుకున్న ఆహారాలు అధిక పోషక విలువలను కలిగి ఉంటాయి మరియు ఆక్సలేట్స్ మరియు ఫైటేట్స్ వంటి పోషక నిరోధకాలను తొలగిస్తాయి. అదనంగా, కొన్ని ఆహారాలను ముందుగా నానబెట్టడం వల్ల శరీరం యొక్క రోగనిరోధక శక్తిని పెంచుతుంది, అనేక వైరల్ ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన ఆహారాన్ని తింటే, శరీరానికి తగినంత పోషణ లభిస్తుంది మరియు వాటి పోషక నాణ్యత వెంటనే పెరుగుతుంది. అలసటను పోగొట్టి, పొట్టను ఆరోగ్యంగా ఉంచి శరీరానికి శక్తిని అందిస్తుంది.

**గసగసాలు**

గసగసాలు ఫోలేట్, థయామిన్ మరియు పాంతోతేనిక్ యాసిడ్ యొక్క ఉత్తమ వనరులలో ఒకటి. గసగసాలలో విటమిన్ బి ఉంటుంది, ఇది జీవక్రియ మరియు బరువు నిర్వహణలో సహాయపడుతుంది. దీనిని ఫ్యాట్ కట్టర్ అని పిలుస్తారు కాబట్టి, బరువు తగ్గాలనుకునే వ్యక్తులకు ఇది గొప్ప ఎంపిక. దీన్ని కడిగి శరీరంలో నిల్వ ఉండే కొవ్వును తగ్గిస్తుంది.

**మెంతులు**

మెంతి గింజలు అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, ఇది ప్రేగులను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం నుంచి బయటపడేందుకు ఇది చక్కటి మార్గం. ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ మెంతి గింజలు వేసి, ఉదయం ఖాళీ కడుపుతో త్రాగాలి. మీ జీర్ణకోశ ఆరోగ్యాన్ని అదుపులో ఉంచుకోవడానికి ఈ ఇంటి చికిత్సను క్రమం తప్పకుండా తీసుకోవాలి. మెంతి గింజలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ప్రయోజనకరంగా ఉంటాయి ఎందుకంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి.

**మామిడికాయలు**

మామిడి చాలా మందికి ఇష్టమైన పండు. కానీ వాటి నుంచి వచ్చే తెల్లటి ద్రవం ఫైటిక్ యాసిడ్, యాంటీ న్యూట్రియంట్. తినడానికి ముందు మామిడి పండ్లను నానబెట్టడం వల్ల ఈ పోషక అవరోధం తొలగిపోతుంది. ఇది మామిడిని మరింత జీర్ణం చేస్తుంది, తక్కువ వేడిని ఉత్పత్తి చేస్తుంది మరియు పోషక సాంద్రతలను అందిస్తుంది. కాబట్టి మామిడికాయలను తినడానికి ముందు నానబెట్టాలి.

**అవిసె గింజలు**

అవిసె గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. నానబెట్టిన అవిసె గింజలను తినడం వల్ల కొలెస్ట్రాల్ సమస్య ఉన్న రోగులకు వారి శరీరంలోని మంచి మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేయడం ద్వారా సహాయపడుతుంది. అవిసె గింజలో ఫైబర్ కూడా ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. మీ పొట్టను మంచి స్థితిలో ఉంచడానికి ఈ పదార్థాన్ని ఉదయం ఖాళీ కడుపుతో తినాలి.

**బాదం**

రాత్రంతా నానబెట్టిన బాదంపప్పులు అధిక పోషకాలను కలిగి ఉంటాయి, అధిక రక్తపోటు మరియు చెడు కొలెస్ట్రాల్ నుండి ఉపశమనం కలిగిస్తాయి. నానబెట్టిన బాదంపప్పులను తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది, శరీరానికి శక్తినిస్తుంది మరియు చర్మం మెరుస్తుంది.

**ఎండుద్రాక్ష**

ఎండుద్రాక్షలో ఐరన్ మరియు యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి మీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీ ఎండుద్రాక్షను రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజు ఉదయం తినడం వల్ల మీ చర్మం కాంతివంతంగా మారుతుంది. చాలా మంది మహిళలు ఇనుము లోపంతో బాధపడుతున్నారు మరియు ఎండుద్రాక్ష చికిత్సకు ఉత్తమ పరిష్కారం.

# చెట్టినాడ్ ఇడ్లీ పొడి

మీకు ఇడ్లీ పౌడర్ ఇష్టమా? ఇడ్లీ పొడితో దోసె తినని వారు ఎవరుంటారు? మీరు అదే సమయంలో చెట్టినాడ్ వంటకాలను ఇష్టపడుతున్నారా? తర్వాత ఇంట్లోనే చెట్టినాడ్ స్టైల్ ఇడ్లీ పౌడర్ ను తయారు చేసుకుని తినండి. ఈ చెట్టినాడ్ ఇడ్లీ పౌడర్ ఇడ్లీ దోసెకే కాదు రైస్ తో కూడా తింటే అద్భుతం. మీ ఇంట్లో మధ్యాహ్న భోజనంలో ఏం వేసుకుని తినాలి అనే ఆలోచన ఉంటే, చెట్టినాడ్ ఇడ్లీ పొడి ఉంటే చాలు, అందులో నెయ్యి వేసుకుని తినవచ్చు.చెట్టినాడ్ ఇడ్లీ పౌడర్ ఎలా చేయాలో తెలుసుకోవాలనుకుంటున్నారా? చెట్టినాడ్ ఇడ్లీ పౌడర్ రిసిపి సాధారణ వంటకం క్రింద ఉంది. దీన్ని చదివి, రుచి ఎలా ఉందో మీ అభిప్రాయాలను మాతో పంచుకోండి.

**అవసరమైనవి:**

పప్పు - 1/2 కప్పు, వేరుశెనగ - 2 టేబుల్ స్పూన్లు, ఎండుమిరపకాయలు - 10, నువ్వులు - 1/2tsp, కరివేపాకు - కొద్దిగా, గుమ్మడికాయ పొడి - 1/4 tsp, ఉప్పు - రుచికి సరిపడా

**రెసిపీ తయారీ విధానం:**

ముందుగా పప్పు, శనగపప్పు, నువ్వులు, కరివేపాకులను విడివిడిగా వేయించి బాణలిలో వేసి చల్లారనివ్వాలి. తర్వాత మిక్సీ జార్ లో వేసి కొద్దిగా చల్లారిన పదార్థాలన్నింటి వేసి, ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత గాలి చొరబడని డబ్బాలో వేసి చెట్టినాడ్ ఇడ్లీ పొడి సిద్ధం చేసుకోవాలి. ఈ ఇడ్లీ పొడిని అవసరమైనప్పుడు నెయ్యితో కలిపి తింటే సూపర్ గా ఉంటుంది.

**గమనిక:**

ఇడ్లీ పొడికి కావాలంటే ఇంకా పచ్చిమిర్చి వేసుకోవచ్చు. మీరు వేరుశెనగ వేయకూడదనుకుంటే, మీరు దానిని దాటవేయవచ్చు. నాణ్యమైన పప్పు పొడి మరియు నువ్వులు రెండింటినీ ఎల్లప్పుడూ వాడండి. అది ఒక్కటే మంచి రుచిని మరియు సువాసనను ఇస్తుంది.



# మీరు అతిగా నిద్రపోతున్నారా...

రాత్రి మంచి నిద్ర ఎంత ముఖ్యమో మనమందరం విన్నాము. కానీ ఇంతవరకు సరిగ్గా తీసుకోలేదు. అది మనకు అందించే అనేక ప్రయోజనాలను మనం మరచిపోతాము. మీరు నిద్రపోతున్నప్పుడు కూడా మానవ మనస్సు నిద్రపోదని గుర్తుంచుకోండి. ఇది చురుకైన మానసిక స్థితి, ఇక్కడ శరీరం తనను తాను రిపేర్ చేయడానికి, కణాలను పునరుత్పత్తి చేయడానికి, మన రోగనిరోధక వ్యవస్థ యొక్క పనితీరును పునరుద్ధరించడానికి మరియు మనస్సును శాంతపరచడానికి పనిచేస్తుంది. బరువు తగ్గడాన్ని ప్రోత్సహించడంలో నిద్ర ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే, చాలామందికి దాని గురించి తెలియదు. మంచి బరువు తగ్గించే ప్రయాణానికి ఆరోగ్యకరమైన నిద్ర కీలకం. అదే కారణంతో, బరువు తగ్గించే ప్రయాణంలో ఉన్నవారు విశ్రాంతి, కోలుకోవడం మరియు నిద్రకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాబట్టి, రాత్రి మంచి నిద్ర బరువు తగ్గడానికి సహాయపడుతుంది, నిద్రలేమి ఒక అవరోధంగా ఉంటుంది. ఈ కథనంలో, అదనపు కిలోల బరువును తగ్గించడంలో మరియు ఫిట్‌గా జీవించడంలో మీకు సహాయపడడంలో నిద్ర మంచి పాత్రను పోషించే కొన్ని ఇతర మార్గాలను ఇక్కడ మనం పరిశీలిస్తాము.

**నిద్రలేమి**

నిద్రలేమి, లేదా పేలవమైన, చెదిరిన నిద్ర విధానాలు జీవక్రియ మరియు హార్మోన్లలో మార్పులకు కారణమవుతాయి, ఇది ఆకలి మరియు ఆకలిని పెంచుతుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని తగ్గిస్తుంది. కాబట్టి, మీరు బరువు తగ్గాలనుకుంటే, మీరు మంచి నిద్రను మరియు మంచి ప్రశాంతమైన నిద్రను కలిగి ఉండాలి. ఈ ఎండలకు మీ శరీరం డీహైడ్రేషన్ కు గురికాకూడదనుకుంటే? ఇవి తినండిఈ ఎండలకు మీ శరీరం డీహైడ్రేషన్ కు గురికాకూడదనుకుంటే? ఇవి తినండి

**జీవక్రియను బలపరుస్తుంది**

మంచి రాత్రి నిద్ర శరీరం యొక్క జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. తగినంత నిద్ర లేని వ్యక్తులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. నిద్రలేమి జీవక్రియ అసాధారణతలకు దారితీస్తుంది. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది.

**ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది**

తగినంత నిద్ర ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు మానసిక స్థితిని పెంచుతుంది. ఒత్తిడి మరియు ఊబకాయం మధ్య లింక్ ఉంది. దీర్ఘకాలిక ఒత్తిడి అనేక ఇతర ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ఒత్తిడి మీ బరువు పెరగడానికి దారితీస్తుంది.ఒక్క వారంలో కొవ్వు తగ్గించుకోవాలనుకుంటున్నారా? శరీరాన్ని రీఛార్జ్ చేస్తుంది మరియు మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకుంటుంది మన




మెదడు అన్ని సమయాలలో నడుస్తున్నప్పటికీ, దానికి విరామం అవసరం. నిద్ర మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది మరియు దానికి తగిన స్థలాన్ని ఇస్తుంది. మీరు ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు మంచి నిద్రను కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఎందుకంటే నిరంతరం పనిచేసే మెదడు బాగా తెలిసిన లేదా సరైన నిర్ణయాలు తీసుకోదు.

**శక్తి స్థాయిలను పెంచుతుంది**

మీరు బాగా విశ్రాంతి తీసుకుంటే, మరుసటి రోజు మీరు శక్తిని పొందుతారు. నిద్రలో ఉన్న శక్తిని శరీరం భద్రపరుస్తుంది. ఆ శక్తి రాబోయే రోజుల్లో ముఖ్యమైన పనులకు ఉపయోగించబడుతుంది.

**రోగనిరోధక శక్తిగా పనిచేస్తుంది**

నిద్రలేమి సమస్య కారణంగా మీరు వైరస్‌లు మరియు ఇన్‌ఫెక్షన్‌లకు గురయ్యే అవకాశం ఉంది. మనం నిద్రపోతున్నప్పుడు, శరీరం యొక్క వివిధ విధులకు ఉపయోగించే శక్తిని రోగనిరోధక వ్యవస్థ మాత్రమే ఉపయోగించుకుంటుంది. ఒక రాత్రి మంచి నిద్ర శరీరానికి సమతుల్య రోగనిరోధక వ్యవస్థను కలిగి ఉంటుంది, ఇది వివిధ ఇన్ఫెక్షన్లతో పోరాడగలదు. మనం నిద్రపోతున్నప్పుడు శరీరం స్వయంగా నయం అవుతుంది మరియు గాయాలు పగటిపూట కంటే రాత్రిపూట వేగంగా మానుతాయి.

**మంచి నిద్ర రొటీన్‌ను ఎలా అనుసరించాలి?**

ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడానికి మీరు ప్రతిరోజూ 7-9 గంటల నిద్రను పొందడం ముఖ్యం. మీరు నిద్రతో మిళితం చేయగల ఇతర అలవాట్లు ఉన్నాయి, ఇవి బరువు తగ్గడానికి మరియు మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో మీకు సహాయపడతాయి:కెఫిన్ వినియోగం తగ్గించాలి:పడుకునే ముందు మీ స్క్రీన్ మరియు గాడ్జెట్ వినియోగాన్ని నియంత్రించండి ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోండి. మిమ్మల్ని మీరు హైడ్రేట్ చేసుకోండి.



# చెరకురసం తీసేప్పుడు అల్లం, నిమ్మకాయ, పుదీనా కూడా కలిపి నలగ్గొడుతున్నారా..

ప్రపంచంలోని ఉష్ణమండల దేశాలన్నింటిలోనూ విరివిగా వాడుకలో ఉన్న పానీయం చెరకురసం. భారత ఉపఖండం, దక్షిణాసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో చెరకురసం విరివిగా దొరుకుతుంది. ఈ ప్రాంతాల్లో వేసవిలో చెరకురసం వినియోగం మరింత ఎక్కువగా ఉన్నాయి.చెరకురసం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. అయితే, చెరకురసం తీసే యంత్రం శుభ్రత, చెరకురసం అమ్మేచోట ఉన్న పరిసరాల శుభ్రత వంటివి కాస్త గమనించి తీసుకోవడం మంచిది.చెరుకు రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలుచక్కెర ఎక్కువగా ఉండే చెరకురసం ఇట్టే సూక్ష్మజీవులను ఆకర్షిస్తుంది. జాగ్రత్తలు తీసుకోకుండా, చెరకురసం తీసుకుంటే లేనిపోని వ్యాధుల బారినపడే ప్రమాదం లేకపోలేదు. చాలాచోట్ల చెరకురసం తీసేటప్పుడు అల్లం, నిమ్మకాయ, పుదీనా వంటివి కూడా కలిపి చెరకును నలగ్గొడతారు. వీటివల్ల రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. చెరకురసం తక్షణ శక్తిని, ఎండతాకిడి నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది. చెరకు రసంలోని క్యాల్షియం ఎముకలకు పటుత్వాన్ని ఇస్తుంది. ఇందులోని ఎంజైమ్స్ జీర్ణకోశంలోని సమతుల్యతను కాపాడి, కాలేయం పనితీరును మెరుగుపరుస్తాయి. తియ్యని రుచి కోసం రసాయనాలతో కూడిన కూల్‌డ్రింకుల కంటే సహజమైన తీపితో కూడిన చెరకురసం తీసుకోవడమే మేలు.

## కంచి కామకోటి పీఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ చైర్మన్



**తిరుమల :** కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామిజీని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు ఆదివారం సాయంత్రం తిరుమలలోని కంచి మఠంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామిజీ చైర్మన్ ను ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా టీటీడీ నూతన ధర్మకర్తల మండలి ఇటీవల తీసుకున్న నిర్ణయాలను పీఠాధిపతి అభినందించారు. తిరుమల పవిత్రతను కాపాడే విధంగా, భక్తులకు మేలు చేకూరేలా నిర్ణయాలు తీసుకోవడం ప్రశంసనీయమని తెలిపారు. తిరుమలను మరింత సుందర దివ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని, వేదవిద్య వ్యాప్తికి కృషి చేయాలని చైర్మన్ కు సూచించారు.

**లడ్డూ కౌంటర్ లో టీటీడీ అదనపు ఈవో ఆకస్మిక తనిఖీలు**

తిరుమలలోని లడ్డూ కౌంటర్‌లో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా టోకెన్ల స్కానింగ్, లడ్డూల జారీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. లడ్డూల రుచి, నాణ్యత పెరగడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్‌వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు..

### బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి వర్షాలు కురవనున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా బంగాళాఖాతంలో మారో అల్పపీడనం ఏర్పడింది. ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఈక్వటోరియల్ హిందూ మహా సముద్రం మీదుగా ఉన్న ఆవర్తనం ప్రభావంతో శనివారం బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ మేరకు అల్పపీడనం వాతావరణ శాఖ తెలిపింది. ఇది ఆదివారం (డిసెంబర్ 8) రోజు ముగిసేనాటికి మరింత బలపడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కొనసాగుతూ 11వ తేదీ నాటికి శ్రీలంక తమిళనాడు తీరంలోని నైరుతి బంగాళాఖాతం సమీపానికి చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తరాంధ్ర, ఉమ్మడి ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణాజిల్లాల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే దీని ప్రభావంతో డిసెంబర్ 11, 12 తేదీల్లో తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. డిసెంబర్ 12వ తేదీన ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా పరిణామం చెందే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక ఈ రోజు (ఆదివారం) అనకాపల్లి, విశాఖపట్నం, కాకినాడ, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో అల్పపీడనం ప్రభావంతో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

## భూతల స్వర్గాన్ని తలపిస్తున్న లోయలు..



**అమరావతి :**కాశ్మీర్ అందాలను ఎంత సేపు చూసినా తనివి తీరదు. ఆ మనోహరమైన ప్రాంతం అపారమైన కళ్లు వేసుకొని చూసేలా ఎంతో చూడముచ్చటగా ఉంటుంది. మామూలుగానే అంత బాగుంటుంది అనుకుంటే.. అలాంటిది భారీ స్థాయిలో తెల్లని మంచు కురుస్తుంటే ఇంకెలా ఉంటుందో ఆలోచించండి. ప్రస్తుతం అక్కడ మంచు వర్షం కురుస్తుంది. ఈ సమయంలో ఆ ప్రాంతంలో మనం కూడా ఉంటే ఎంత బాగుండు అని అనుకోనివారు ఉండరేమో కదా. ఆ చల్లని మంచును, ఆ ప్రకృతి అందాలను ఆస్వాదించాలని ఎందుకు ఉండదు చెప్పండి..! ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలోని మచిల్ సెక్టార్‌లో తెల్లవారుజామున నుంచి మంచు వర్షంలా కురుస్తోంది. కాశ్మీర్‌లో ఈ రాత్రి నుంచి వాతావరణం తడిగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మైదాన ప్రాంతాల్లో వర్షాలు, కొండలపై తేలికపాటి నుంచి మోస్తరు మంచు కురుస్తోంది. జమ్మూకాశ్మీర్‌లో రాబోయే రెండు రోజులు తేలికపాటి వర్షాలతో పాటు మంచు ఇదే విధంగా కురుస్తుందని అంచనా వేశారు. దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్ మైనస్ 4.5 డిగ్రీల సెల్సియస్ వద్ద స్థిరపడింది. ఇది అత్యంత శీతల ప్రదేశం. మరోవైపు జమ్మూకాశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో ఉష్ణోగ్రత.. మునుపటి రాత్రి మైనస్ 4.1 డిగ్రీల సెల్సియస్‌తో పోలిస్తే ప్రస్తుతం మెరుగుపడింది. ఇది ఈ సీజన్‌లోనే ఇప్పటివరకు మూడవ అత్యల్పంగా ఉంది. ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారాలో కూడా ఇదే విధమైన రాత్రి ఉష్ణోగ్రత నమోదైంది. కాశ్మీర్ ముఖ ద్వారమైన ఖాజిగుండ్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 2.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు కాగా.. దక్షిణ కాశ్మీర్‌లోని కోకెర్‌నాగ్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 2.2 డిగ్రీల సెల్సియస్‌గా ఉంది.

## గర్భందాల్చిన యువతి..

### కిడ్నాప్ చేసి చంపి పాతిపెట్టిన యువకులు

**చండీగఢ్:** ఒక యువతి గర్భందాల్చింది. ముగ్గురు యువకులు ఆమెను కిడ్నాప్ చేశారు. గర్భవతి అయిన ఆ యువతిని హత్య చేసి ఆమె మృతదేహాన్ని పాతిపెట్టారు. మిస్సింగ్‌పై దర్యాప్తు చేసిన పోలీసులు మృతురాలి ప్రియుడు, అతడి స్నేహితులను అరెస్ట్ చేశారు. హర్యానాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 21న నంగ్లోయ్ ప్రాంతంలో నివసించే ఏడు నెలల గర్భిణి అయిన 19 ఏళ్ల యువతి అదృశ్యమైంది. కాగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇంటి నుంచి పారిపోయే నెపంతో ప్రియుడైన 19 ఏళ్ల సలీమ్ అలియాస్ సంజు, అతడి సహచరులైన 19 ఏళ్ల సోహిత్, పంకజ్ కలిసి గర్భవతి అయిన ఆ యువతిని కిడ్నాప్ చేసినట్లు తెలుసుకున్నారు. ఊపిరాడకుండా చేసి ఆమెను హత్య చేసి రోహ్‌తక్‌లోని మదీనా గ్రామంలో మృతదేహాన్ని పాతిపెట్టినట్లు దర్యాప్తులో తేలింది. మరోవైపు యువతి ప్రియుడు సలీమ్, పంకజ్‌ను పోలీసులు తొలుత అరెస్ట్ చేశారు. పారిపోయిన సోహిత్ అలియాస్ రితిక్ కోసం నెలన్నర రోజులుగా వెతుకుతున్నారు. అయితే రోహ్‌తక్‌లోని సింఘాసన్ బాంక్వెట్ సమీపంలో సోహిత్ ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో శుక్రవారం ట్రాప్ చేసి అతడ్ని అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.




# రోజుకో వేషం పూటకో మోసం

## కొంచెం ఏమరపాటుగా ఉన్నా.. కొంప మునిగినట్లే!

**అమరావతి:**సైబర్ క్రైమ్ నేరగాళ్లు రోజురోజుకు యథేచ్ఛగా మోసాలకు పాల్పడుతున్నారు. కొత్త రకం ఎత్తులు వేస్తూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. సైబర్ నేరాలపై పోలీసులు ఎంత అవగాహన కల్పిస్తున్నా బాధితుల సంఖ్య రోజు పెరుగుతూనే ఉంది. బహుమతులు ఓవైపు, మరోవైపు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశలను రేకెత్తిస్తున్నారు. మరోవైపు ప్రముఖుల సోషల్ మీడియా ఖాతాల డీపీలు ఉపయోగించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. కానీ ఇప్పుడు వారు రూట్ మార్చారు. ఇటీవల డిజిటల్ అరెస్ట్‌ల పేరుతో అమాయక ప్రజలను బెదిరిస్తూ సైబర్ కేటుగాళ్లు సరికొత్త పంథాలో ప్రజలను దోచుకుంటున్నారు. నకిలీ పోలీస్ స్టేషన్లు.. ఫేక్ కోర్టులతోనూ హడల్ ఎంతిస్తున్నారు. కస్టమ్స్‌లో మీ పార్శిళ్లు పట్టుబడిందని.. లేదా అయినవాళ్లు క్రైమ్‌లో ఇరుక్కున్నారని బెదిరిస్తున్నారు. అంతేకాదు మాదకద్రవ్యాలు, ఉగ్రవాద కేసుల్లో విచారిస్తున్నామో ఇలా రోజుకో వేషం, పూటకో మోసంతో నిలువునా ముంచేస్తున్నారు. బాధితులను ఉన్నచోట నుంచి కదలనివ్వరు, ఊపిరి ఆడనివ్వరు. భయపెట్టడం, బెదిరించడమే వారి పెట్టుబడి. పొరపాటున వారికి చిక్కితే ఖాతాలు ఖాళీ చేసి మాయమవుతారు. డిజిటల్ అరెస్ట్ అనే ప్రక్రియే అసలు లేదని ప్రభుత్వాలు చెబుతున్నా.. చాలా మంది మోసపోతున్నారు. కొందరు మాత్రం తెలివిగా ఆలోచించి బయటపడుతున్నారు. ఇప్పుడు తాజాగా విజయవాడకు చెందిన ముగ్గురు వేర్వేరు వ్యక్తులకు డిజిటల్ అరెస్ట్ అంటూ బెదిరింపు ఫోన్‌లు వచ్చాయి. కానీ వారు చాకచక్యంగా వ్యవహరించి బయటపడ్డారు. అది ఎలానో చుడండి.. సైబర్ క్రైమ్ కేటుగాడు విజయవాడకు చెందిన ఓ మహిళకు ఫోన్ చేశాడు. నేను సీబీఐ అధికారిని అంటూ పరిచయం చేసుకున్నాడు. ముంబయి మనీ లాండరింగ్ ముఠాతో మీ అమ్మాయికి సంబంధాలున్నాయని చెప్పాడు. ఆమె పేరు, ఆధార్ నంబర్‌తో సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా లెటర్ హెడ్‌పై కొన్ని సెక్షన్‌లు ఉటంకిస్తూ అరెస్ట్ వారెంట్ చూపించాడు. దీని ప్రకారం 3 నుంచి 7 సంవత్సరాల జైలుశిక్ష, లేక రూ.5 లక్షల జరిమానా లేదా రెండూ విధిస్తామంటూ భయపెట్టాడు.



దీంతో ఆ బాధితురాలికి ముచ్చెమటలు పట్టాయి. అలానే ఓ ఎలక్ట్రికల్ ఏఈకి ఫోన్ చేశారు కేటుగాళ్లు.. మీ అబ్బాయి సైబర్ క్రైమ్ కేసులో చిక్కుకున్నాడని బెదిరించాడు. ఆయన లొంగలేదు .. దీంతో కనీసం రూ.5000లు అయినా పంపండంటూ సైబర్ నేరగాళ్లు బతిమాలుకున్నారు. ఓ ప్రైవేట్ ఉద్యోగికి ఫోన్ చేసి మీ కుమారుడు డ్రగ్స్ కేసులో నిందితుడని భయాందోళనలకు గురిచేశారు. కానీ బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మోసానికి గురికాకుండా బయటపడ్డారు. డిజిటల్ అరెస్ట్ అంటూ వస్తున్న పుకార్లకు భయపడవద్దని పోలీసులు చెప్తున్నారు. పోలీసులమంటూ వీడియో కాల్, లేదా ఫోన్‌కాల్ చేస్తే ఎవరూ భయపడవద్దని పోలీసులు సూచిస్తున్నారు. కాల్ కట్ చేసి, వెంటనే ఫోన్ స్విచాఫ్ చేయాలని చెబుతున్నారు. ఆ తర్వాత సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సమాచారం అందించాలని పోలీసులు పేర్కొంటున్నారు

# వివాహితపై ప్రియుడు కత్తితో దాడి

### అనాథలైన ఇద్దరు చిన్నారులు..

**అమరావతి :** మహిళ ఒకసారి "నో" చెప్పిందంటే.. ముమ్మాటికీ వద్దనే అర్థం అది సంసారమైనా, వివాహేతర సంబంధమైనా, వ్యాపార లావాదేవీలైనా ఒకటే.. ఈ విషయాన్ని సినీ హీరో పవన్ కళ్యాణ్ తన "వకీల్‌సాబ్", అల్లు అర్జున్ "అల వైకుంఠపురంలో" సినిమా మాధ్యమాల ద్వారా బలంగా చెప్పారు. ఇదే విషయాన్ని పెద్దలు, సంఘ సంస్కర్తలు కూడా ఎన్నో మార్లు చెప్పారు.. అయినా.. ఎవరికీ చెవికి ఎక్కడం లేదు.. మహిళల మనోభావాలు, ఇష్టా అయిష్టాలతో సంబంధం లేకుండా శారీరక సుఖమే లక్ష్యంగా మృగంలా మారిన మగాళ్ళు ఆమెపై దాడికి తెగబడుతూనే ఉన్నారు. తమ అహంపై దెబ్బకొట్టారన్న కక్షతో వారి అంతు చూస్తున్నారు. ఫలితం మహిళ ప్రాణాలు పోగొట్టుకుంటుంటే.. మృగంలా ప్రవర్తిస్తున్న కామాంధులు కటకటాలపాలవుతున్నాడు ప్రాంతం ఏదైనా, పరిస్థితులు ఎలాంటివైనా మగువ మనుగడకు ముప్పు తప్పడం లేదు.. ప్రకాశంజిల్లా గిద్దలూరు పట్టణంలోని రజకవీధిలో ఇలాంటి పరిస్థితుల్లోనే దారుణం జరిగింది. కొన్నాళ్ళు సహజీవనం చేసి అది నచ్చక దూరంగా ఉంటున్న ఓ వివాహిత మహిళపై ఆమె ప్రియుడు కత్తితో దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో మహిళ తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రిలో వైద్యం అందిస్తుండగా చికిత్స పొందుతూ ఆ మహిళ మృతి చెందింది. మృతురాలి భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో తన ఇద్దరు బిడ్డలతో ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్న ఆమె, ఓ యువకుడి మాటలు నమ్మి సహజీవనం చేసింది. అయితే ఆ యువకుడి పోకడలు నచ్చక ఆమె దూరంగా ఉండటంతో కక్ష కట్టి హత్య చేశాడో ఉన్మాది. మృతురాలికి 6 ఏళ్ళ పాప, 5 ఏళ్ళ బాబు ఉన్నారు. తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా, తల్లి హత్యకు గురికావడంతో ఆ ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలారు. ఈ దారుణ ఘటన ప్రకాశం జిల్లాలో చోటు చేసుకుంది. ప్రకాశంజిల్లా గిద్దలూరులోని రజకవీధిలో వివాహిత మహిళ సుహాసిని (24) దారుణ హత్యకు గురైంది. వివాహేతర సంబంధం నేపథ్యంలో ప్రియుడే ఆమెను కత్తితో పొడిచి హత్య చేశాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా రాచర్లకు చెందిన సుహాసిని (24) అనే వివాహిత మహిళ తన భర్త రెండేళ్ల క్రితం అనారోగ్యంతో




మృతి చెందడంతో ఇద్దరు బిడ్డలతో ఒంటరిగా జీవిస్తోంది. భర్త మరణానంతరం సుహాసిని గిద్దలూరు వచ్చి ఓ రెడీమేడ్ దుస్తుల దుకాణంలో పని చేస్తోంది. ఈ క్రమంలోనే ఆమె స్వగ్రామం రాచర్లకే చెందిన నానీ అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. కొన్నాళ్ళు వీరిద్దరూ సహజీవనం చేశారు. అయితే నానీ పోకడలు నచ్చక ఇటీవల సుహాసిని అతడిని దూరం పెట్టింది. తనతో సహజీవనం చేయడం లేదన్న కక్షను పెంచుకున్న నాని, సుహాసినిని హతమార్చాలని కుట్ర పన్నాడు. రెండు రోజుల క్రితం గిద్దలూరులో ఉంటున్న సుహాసిని దగ్గరకు వచ్చాడు. సుహాసినితో మాట్లాడుతూనే తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెపై దాడి చేశాడు. కత్తితో ఆమె ఛాతీలో పొడిచాడు. తీవ్రగాయంతో సుహాసిని కేకలు వేయడంతో నానీ అక్కడి నుంచి పారిపోయాడు. వెంటనే స్థానికులు ఆమెను గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సుహాసిని మృతిచెందింది. ఈ ఘటనపై మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు నాని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## ప్రపంచాన్ని పట్టి పీడుస్తున్న

# అవినీతి చీడపీడలు

నేటి ప్రపంచ మానవాళి పలు సవాళ్లు, అసమానతలు, అన్యాయాలు, విషాదాలు, మారణహోమాలు, అపరిమిత అవినీతి చేష్టలు లాంటి సమస్యలతో సతమతం అవుతున్నది. ప్రపంచ యువత అనేక రంగుల కలలు, ఎదగాలనే ఆకాంక్షలతో ముందుకు సాగడానికి ప్రయత్నాలు చేస్తున్న వేళ అవినీతి, లంచగొండితనం లాంటి చెదలు వారిని ఎదుగుదలను/ఉద్యోగ ఉపాధులను/విద్యా అవకాశాలను/నైపుణ్య ప్రదర్శనలను/ వైద్య ఆరోగ్య సంరక్షణను అడ్డుకోవడం, యువతలో అశాంతికి ఆజ్యం పోయడం జరుగుతున్నది. దీనికి తోడుగా అవినీతి చెదలు విస్తరిస్తూ పర్యావరణ విధ్వంసం, ప్రతికూల వాతావరణ మార్పులకు కారణం అవుతున్నది. ప్రపంచవ్యాప్త 1.9 బిలియన్ల యువత అవినీతికి వ్యతిరేకంగా ప్రమాణం చేసి, బలీయ శక్తిగా ఎదిగి, నైతికతకు పట్టం కట్టి, అక్రమాల కట్టడికి నడుం బిగిస్తేనే ఉజ్వల భవిత దర్శనమిస్తుందని తెలుసు కోవాలి. ప్రపంచ యువత నైతిక ప్రవర్తన, పారదర్శకత, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేస్తూ అవినీతి నిర్మూలనకు పూనుకోవాలని, ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ప్రపంచమే ఒక యుద్ధ క్షేత్రంగా మారి మానవత్వం మసకబారుతుందని గుర్తుంచుకోవాలి.

**అవినీతి నిర్మూలన యజ్ఞంలో ప్రపంచ యువత ఏకం కావాలి:**


ఆధునిక పౌర సమాజంలో వేళ్లూనుకుపోయిన అవినీతి చెదలు, లంచాల పీడలను పెకిలించడానికి యువశక్తి మాత్రమే చొరవ చూపాలి. యువతలో అవినీతి నిర్మూలన పోరాటాగ్నిని రగల్చడానికి ఐరాస నేతృత్వంలో 2004 నుంచి ప్రతి ఏట 09 డిసెంబర్ రోజున ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినం(ఇంటర్నేషనల్ ఆంటీ-కరప్షన్ డే)" పాటించుట జరుగుతోంది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం-2024 థీమ్‌గా "అవినీతి నిర్మూలనకు యువతను ఏకం చేయడం: రేపటి సమాజ నైతిక ప్రవర్తనకు పునాదులు వేయడం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. అవినీతి నిర్మూలనకు యువ యోధుల్లో నైతిక ప్రవర్తన, నీతివంతమైన సమాజ స్థాపన, లంచగొండి గుణాలను పాతరేయడం, నీతి నిజాయితీల ప్రాధాన్యాన్ని పలు వేదికల్లో చర్చించడం, అక్రమార్కుల భరతం పట్టడం, లంచావతారులను అవినీతి నిరోధక శాఖ ద్వారా పట్టించడం, నీతిమంతులను సన్మానించడం, పారదర్శక పాలన ప్రయోజనాలను అవగాహన పర్చడం, అవినీతికి వ్యతిరేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా ప్రచారం చేస్తున్నారు. ఈ ఏడాది హాష్‌ట్యాగ్‌గా 'యునైటెడ్‌అగెనిస్ట్‌కరప్షన్' అనే నినాదాన్ని తీసుకున్నారు.

**భారత్‌లో పెచ్చరిల్లుతున్న అవినీతి చీడపీడలు:**

భారత్‌లో అవినీతి, లంచగొండితనం నిత్య నినాదంగా, సర్వవ్యాప్తం అయ్యింది. వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు, సర్పంచ్ నుంచి కేంద్ర మంత్రి వరకు ఎవ్వరి చరిత్ర చూసినా అవినీతి, అక్రమార్జనల కంపు కొడుతున్నది. లంచం ఇవ్వనిదే చిన్న చీమైనా కుట్టడం లేదు. అవినీతి చేయని అధికారి కనిపించడం అసాధ్యంగా తోస్తున్నది. నిత్యం అవినీతి నిరోధక శాఖ పన్నిన వలలో అవినీతి తిమింగలాలు పడుతూనే ఉన్నాయి. అనివీతి నిర్మూలనకు చేసిన చట్టాలకు లంచాల కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి. మన దేశంలో అవినీతి నిర్మూలన చట్టం-1988, భారతీయ న్యాయ సన్‌హిత-2023, లోక్‌పాల్, లోకాయుక్త, విజిల్ బ్లోయర్స్ ప్రొటెక్షన్ ఆక్ట్-2014, సివిసీ, సిబిఐ, రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ లాంటివి భారత్‌లో అమలు అవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో అవినీతిని కొలిచే సూచికలను 'ట్రాన్స్‌ఫరెన్సీ ఇంటర్నేషనల్' అధ్యయనం చేసి వివిధ దేశాల జాబితాను తయారు చేస్తున్నది. 2023లో విడుదలైన "గ్లోబల్ కరప్షన్ పర్‌సెప్షన్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాల జాబితాలో భారత్‌కు 93వ స్థానం దక్కింది. ప్రపంచవ్యాప్తంగా అవినీతిని అంతం చేయడానికి యువతను ఏకం చేస్తూ శక్తివంతం చేయడం, ప్రపంచ వ్యాప్తంగా సంఘీభావం ప్రకటించడం, చట్టాల అమలు, ప్రభుత్వ పని తీరును మెరుగు పరచడం లాంటి చర్యలు నిరంతరం ఉద్యమంగా కొనసాగాలి. ప్రతి ఒక్కరు "అవినీతికి నో" చెప్పాలి. అవినీతి, అక్రమార్జన, అధికార దుర్వినియోగం, మోసాలు, లంచాలు లాంటి దురాలోచనలు ప్కపంచాభివృద్ధికి ప్రతిబంధకాలని తెలుసు కోవాలి. అవినీతి శృంఖలాలను ఛేదిద్దాం, అక్రమార్జన పరుల భరతం పడదాం, నైతిక ప్రవర్తన ఆయుధాలను సిద్ధం చేద్దాం. మనందరం ఏకమైతే, లంచగొండితనం తోక ముడుస్తుంది. అవినీతి ఆలోచన మానవాళి అభివృద్ధికి గొడ్డలి పెట్టు, దేశభక్తి గొడ్డలితో అవినీతి విష వృక్షాన్ని నిర్దయగా నరికేద్దాం. అవినీతి అంతమే యువత నినాదం కావాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

## మల్లన్న ఆలయానికి పెరిగిన భక్తుల రద్దీ..



**శ్రీశైలం:** నంద్యాల జిల్లా శ్రీశైలంలో ముక్కంటి మల్లన్న ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఈ రోజు ఆదివారం కావడంతో క్షేత్రంలో భక్తులు రద్దీ పెరిగింది. క్షేత్రమంత భక్తజనంతో సందడి వాతావరణం నెలకొంది. భక్తులు వేకువజామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా శని, ఆది, సోమవారాలలో అలంకార దర్శనానికి మాత్రమే అధికారులు అనుమతిస్తున్నారు. స్వామి అమ్మవార్ల దర్శనార్థమై భక్తులు క్యూలైన్లు, దర్శన కంపార్టుమెంట్లలో బారులు తీరారు. శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు 4 గంటల సమయం పడుతుంది. మరో పక్క భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ ఈవో శ్రీనివాస రావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనార్థమై క్యూలైన్లు, కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం, పాలు, బిస్కెట్స్ మంచి నీరు అందిస్తున్నామని దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

## వర్రా రవీంద్రారెడ్డి కేసు..



### వైఎస్ అవినాష్ రెడ్డి పీఏకు పోలీసుల నోటీసులు

**అమరావతి :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ బండి రాఘవరెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టుల విషయంలో వైసీపీకి చెందిన వర్రా రవీంద్రారెడ్డి అరెస్టైన సంగతి తెలిసింది. వర్రా రవీంద్రారెడ్డి కేసులో విచారణకు హాజరు కావాలంటూ కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ బండి రాఘవరెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోమవారం ఉదయం కడప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. మరోవైపు బండి రాఘవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ ఏపీ హైకోర్టులో విచారణలో ఉంది. డిసెంబర్ 12వ తేదీన విచారణకు రానుంది. అయితే అప్పటి వరకూ బండి రాఘవరెడ్డిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దంటూ ఏపీ హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో గత కొంతకాలంగా అజ్ఞాతంలో ఉన్న బండి రాఘవరెడ్డి.. ఆదివారం పులివెందులలో ప్రత్యక్షమయ్యారు. దీంతో పులివెందుల పోలీసులు బండి రాఘవరెడ్డి ఇంటికి వెళ్లారు. విచారణకు రావాలని కోరారు. అయితే నోటీసులు ఉంటే తప్ప విచారణకు రానని బండి రాఘవరెడ్డి చెప్పినట్లు తెలిసింది. మౌఖికంగా పిలిస్తే రానని.. నోటీసులు ఉంటేనే వస్తానంటూ స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో పులివెందుల పోలీసులు బండి రాఘవరెడ్డికి నోటీసులు ఇచ్చారు. సోమవారం ఉదయం కడపలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు రావాలని ఆదేశించారు. మరోవైపు వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, వంగలపూడి అనిత, వైఎస్ షర్మిల వంటి విపక్ష నేతలపై అసభ్యకరమైన పోస్టులు పెట్టారంటూ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డిపై కేసు నమోదైంది. పులివెందుల నియోజకవర్గానికి చెందిన ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే వర్రా రవీంద్రారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయగా.. ప్రస్తుతం అతను కడప జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇదే కేసులో వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ బండి రాఘవరెడ్డి కూడా నిందితుడిగా ఉన్నారు. దీంతో విచారణ కోసం పోలీసులు బండి రాఘవరెడ్డికి నోటీసులు ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వం చేస్తున్న స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది : వైఎస్ జగన్

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌పై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రతి స్కూల్లో జరిగే పేరెంట్స్ కమిటీ సమావేశాల పేరు మార్చి, ఆ సమావేశాలు ఏదో ఇప్పుడే జరుగుతున్నట్టుగా.. హంగామా చేస్తున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. పేరెంట్స్ మీటింగ్‌ను చంద్రబాబు ప్రచార వేదికలుగా మార్చుకున్నారన్న వైఎస్ జగన్.. కూటమి ప్రభుత్వం చేస్తున్న స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యావ్యవస్థకు ఏం చేశామనే దానిపై వివరాలు వెల్లడిస్తూనే.. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థను దెబ్బతీస్తోందంటూ వైఎస్ జగన్ ఆరోపించారు. వైసీపీ హయాంలో తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలను నాశనం చేస్తూ.. అమ్మకు వందనం పేరిట తల్లిదండ్రులకు సున్నం రాసి, వారిని దగా చేశారని వైఎస్ జగన్ మండిపడ్డారు. పాఠశాలల్లో సహజంగా జరిగే పేరెంట్స్ సమావేశాలపై పబ్లిసిటీ చేయించుకుంటున్నారని.. వైసీపీ హయాంలో 15,715 పాఠశాల్లో మొదటి విడత, 22,344 పాఠశాలల్లో మలివిడత నాడు-నేడు పనులన్నీ తల్లిదండ్రుల కమిటీల భాగస్వామ్యంతోనే జరిగాయని వైఎస్ జగన్ గుర్తు చేశారు. పిల్లలందరికీ ఇంగ్లిష్ మీడియంలో బోధన చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా పేరెంట్స్ కమిటీలు ఆమోదించి తీర్మానాలు చేశాయన్నారు. ఆ పేరెంట్స్ కమిటీ సమావేశాలకు కూటమి సర్కారు కొత్త టైటిల్స్ పెట్టి, తామేదో కొత్తగా చేస్తున్నామనే భ్రమ కల్పించడానికి ప్రయత్నిస్తోందని వైఎస్ జగన్ విమర్శించారు. చివరకు పేరెంట్స్ కమిటీ సమావేశాలకు దాతలనుంచి చందాలు, సామగ్రిని తీసుకో వాలని ఉత్తర్వులు కూడా జారీ చేయడం దారుణమని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇంట్లోని ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామంటూ ఊరూరా డప్పుకొట్టారని.. అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా ఇప్పటివరకూ ఒక్కపైసా ఇవ్వలేదని జగన్ విమర్శించారు. వైసీపీ హయాంలో అమలు చేసిన అమ్మ ఒడి పథకాన్ని కూడా ఆపేశారని.. బడ్జెట్లో నిధులు కూడా కేటాయించలేదని జగన్ ట్వీట్‌లో రాసుకొచ్చారు. తల్లికి వందనం డబ్బులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు.పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్‌కళ్యాణ్, విద్యాశాఖమంత్రిగా లోకేష్ అసలు దీని గురించి ఎందుకు మాట్లాడలేదంటూ వైఎస్ జగన్ నిలదీశారు. ఒక్కమాట కూడా మాట్లాడటం లేదంటే తల్లిదండ్రులకు సున్నం పెడుతున్నట్టే కదా అంటూ సెటైర్లు వేశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకంపైనా వైఎస్ జగన్ విమర్శలు చేశారు. డొక్కా సీతమ్మ అనే మహా తల్లి పేరుపెట్టి స్కూళ్లలో, హాస్టళ్లలో విద్యార్థుల డొక్కమాడుస్తున్నారంటూ మండిపడ్డారు. ఆయాలకు జీతాలు కూడా ఇవ్వడం లేదని.. విద్యార్థులు అపరిశుభ్రమైన ఆహారం తిని ఆరోగ్యంపాడై ఆస్పత్రుల్లో చేరుతున్నారని ఆరోపించారు. విద్యాదీవెన, వసతి దీవెనలకు ఈ జనవరి వస్తే నాలుగు త్రైమాసికాలుగా ఎలాంటి చెల్లింపులు లేవని..

# క్రీడలు మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తాయి

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన తొర్రూర్ ఎస్సై ఉపేందర్







**తొర్రూర్ డిసెంబర్ 8 (ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలో ని అరిపిరాల గ్రామంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను తొర్రూర్ స్థానిక ఎస్సై ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉపేందర్ బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ... యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి అని అన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు ఉండాలి అని, భవిష్యత్తులో ఇలా క్రీడా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి మీ మండలానికి మీ గ్రామానికి మీ ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే , ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు అలాగే గెలిచాము అని గర్వపడవద్దు అంటూ స్నేహపూర్వకంగా క్రీడలను ఆడాలి. ఓడిపోయినా ఓటమి విజయానికి నాందిగా భావించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్, రావుల కిషన్ రెడ్డి, గద్దల పరుశురాం, వెంకటేష్, అరుణ్,శ్రావణ్,మహేష్, ప్రశాంత్, మధు, శివ క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 08:-** వెలమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంథని డివిజన్ వెలమ సంఘం గౌరవ అధ్యక్షులు ఇనగంటి మురళీ మనోహర్ రావు డిమాండ్ చేశారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వెలమ సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతినేలా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల సైతం ముట్టడించాడానికి వెనుకాడేది లేదని హెచ్చరించారు.

# రేషన్ కార్డ్ దారులకు త్వరలో సన్న బియ్యం: మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 08:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమ లుకు కసరత్తు చేస్తోంది. అయితే.. ఆరు గ్యారెంటీల అమలు కోసం ఈ నెల 28 నుంచి ప్రజా పాలన పేరుతో గ్రామ సభలు నిర్వహిస్తు న్నామని,మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఈరోజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ..రేషన్ కార్డ్ దారులకు సన్న బియ్యం ఇవ్వబోతున్నట్లు ప్రకటిం చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అన్ని రంగాలను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వము తెలంగాణను 10 ఏళ్లు నిర్లక్ష్యం చేశారని, విమ ర్శించారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాదు ఇప్పుడు టాప్ లో ఉందన్నారు..

# గుండెపోటుతో బుగ్గారం ఎంపీడీఓ మృతి

## ఎంపీడీఓ మృతికి పలువురి సంతాపం..



**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి)** జగిత్యాల జిల్లా బుగ్గారం ఎంపీడీఓ గా విధులు నిర్వర్తిస్తున్న మాడిశెట్టి శ్రీనివాస్ గుండెపోటుతో మృతిచెందడం బాధాకరమని పలువురు నాయకులు, ఉద్యోగులు పేర్కొన్నారు.శనివారం రాత్రి కరీంనగర్ లోని ఆయన నివాసంలో ఎంపీడీఓ శ్రీనివాస్ కు గుండె పోటురావడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారని అయినా ఆయనను కాపాడుకోలేకపోయామని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా రోదిస్తూ తెలిపారు. ఫిబ్రవరిలో జరిగిన బదిలీల్లో శ్రీనివాస్ బుగ్గారం ఎంపిడిఓగా బదిలీపై వచ్చి అంకితభావంతో విధులు నిర్వర్తించారని ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందితో పాటు ఎంపిఓ అఫ్జల్ మియా, పంచాయితీ కార్యదర్శులు, కారొబార్లు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ పార్టీల నాయకులు శ్రీనివాస్ సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో జగిత్యాల జిల్లాలోని తోటి అధికారులతో, తన సిబ్బందితో గడిపి ఆయన అకాల మరణం చెందడంతో ఉద్యోగులు, నాయకులు, ప్రజలు, దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఎంపీడీఓ శ్రీనివాస్ మృతిచెందిన విషయం తెలుసుకున్న బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్,బుగ్గారం మాజీ జెడ్పిటిసి బాధినేని రాజేందర్ లు, బుగ్గారం ఎంపిఓ అఫ్జల్ మియా, పంచాయితీ కార్యదర్శులు,ఇతర ఉద్యోగులు ఆదివారం కరీంనగర్ లోని ఆయన నివాసానికి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీనివాస్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఎంపీడీఓ శ్రీనివాస్ మృతి పట్ల జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, చందయ్యపల్లె మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి,జాతీయ ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్,జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం, మండల కాంగ్రెస్ నాయకులు నగునూరి నర్సా గౌడ్, జంగ శ్రీనివాస్, రాజశేఖర్, సమీద్,,పంచాయితీ కార్యదర్శులు, కారొబార్లు, కార్యాలయ సిబ్బంది, నాయకులు గట్టు గంగారాం,డాక్టర్. నక్క రాజు, నక్క జితేందర్, శ్రీనివాస్, రాజేందర్ రావు, అశోక్ రావు, తదితరులు సంతాపం ప్రకటించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి..

## - బుగ్గారం ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి..



**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి)** జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ ఆశోక్ కుమార్ నేతృత్వంలో నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా బుగ్గారం ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి కోరారు.ఆదివారం ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 11 న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జాబ్ మేళాలో 50 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని 2 వేల మంది నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఎస్సై వెల్లడించారు.బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలో 11గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువతి, యువకులు పోలీసుల ప్రచార పోస్టర్లలో ఉన్న క్యుఆర్ కోడ్ ద్వారా పెద్ద ఎత్తున తమ పేర్లు నమోదు చేసుకోవాలని శ్రీధర్ రెడ్డి సూచించారు. బుగ్గారం మండలంలోని యువత పోలీసు జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని ఎస్సై ఆకాంక్షించారు..

# జాతీయ పోటీలకు కెవి విద్యార్థి ఎంపిక




రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 08:- తెలంగాణ రాష్ట్ర స్థాయిలో బంగారు పథకాలు సాధించిన క్రీడకారులను రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎంపి , జిల్లా ఎమ్మెల్యేలు అభినందించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి కరాటే సెలక్షన్స్, టోర్నమెంట్లో ఎన్టిపిసి జ్యోతినగర్ కు చెందిన కేంద్రీయ విద్యాలయం విద్యార్థి బంగారు పథకం సాధించి సత్తాను చాటుకుంది. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన రామగుండం ఎన్టిపిసి కేంద్రీయ విద్యాలయం విద్యార్థి తగరపు శ్రీహిత రాజ్ అండర్-17 బాలికల విభాగంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ఇండియా ( ఎస్ జి ఎఫ్ ఐ) నిర్వహిస్తున్న జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికై చిచ్చర పిడుగు అనే పేరును సార్ధకం చేసుకుంది. విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తుంది. శ్రీహిత రాజ్ పలు రాష్ట్రస్థాయి కరాటే పోటీలో పాల్గొని అనేక పథకాలను సొంతం చేసుకుంది. శ్రీహిత రాజ్ సాఫ్ట్ బాల్ క్రీడలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచింది. అదేవిధంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఫెన్సింగ్ పోటీల్లో సైతం పాల్గొని ప్రముఖుల మన్నలను పొందింది.జాతీయస్థాయి కరాటే పోటీల్లో పథకాలు సాధించడమే ప్రధాన లక్ష్యమని శ్రీహితరాజ్ తెలిపింది. ఎస్ జి ఎఫ్ ఐ కరాటే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఎన్టిపిసి విద్యార్థిని రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎంపి గడ్డం వంశీక్రుష్ణ, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాదవి, అలాగే గోదావరిఖని ఏ ఎస్ పి మడత రమేష్, సింగరేణి ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కొము రాజు, శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.

# రైతు బిడ్డగా తెలంగాణా తల్లి విగ్రహం..

## రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం..

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్య..



**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి) :** రైతులకు రుణమాఫీ చేసే విషయంలో ఒక రాష్ట్రానికే బాధ్యత ఉంటుందా..? కేంద్రానికి బాధ్యతలేదా అని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.యూపీఏ హయంలో రుణ మాఫీ విషయంలో కేంద్రమే బాధ్యత తీసుకుందని కానీ బీజేపీ ప్రభుత్వం కేంద్రం తన భాత్యతల నుంచి తప్పుకుంటుందని ఆయన విమర్శించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణా తల్లి విగ్రహం రాచరిక వ్యవస్థకు అద్దం పట్టేలా రూపొందించారని దాని స్థానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బిడ్డను పోలి ఉండేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు. ఆదివారం జీవన్ రెడ్డి జగిత్యాలలోని ఇందిరభవన్ లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శు భాకాంక్షలుతెలియజేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 200ల యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, 500లకే సిలిండర్ పంపిణీ చేయడం జరుగుతుతుందన్నారు.ఈ పథకాల అమలుకు కోసం పది వేల కోట్లు రాష్ట్రం ప్రభుత్వం రాయితీ వెచ్చించిందని జీవన్ రెడ్డి వివరించారు.తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు విషయంలో భారాస మిర్శలు తగవన్నారు.తెలంగాణ తల్లి అనేది సామాన్యుల తల్లి అన్ని వర్గాలకు అనుకూలంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూళ్లల్లో సొంత భవనాలు కట్టించే కార్యక్రమం చేపట్టిందన్నారు. రైతులు పండించిన సన్న రకం వరికి మద్దతు ధరతో పాటు 500ల బోనస్ ఇస్తున్న రాష్ట్రం ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో ను ఇవ్వడం లేదన్నారు.మహిళా సంక్షేమం కోసం తెలంగాణా రాష్ట్రంలో ఎన్నో అమలు చేస్తున్నామని దేశంలో మీరెక్కడైన అమలు చేస్తున్నారా అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డ చెప్పాలని జీవన్ రెడ్డి ప్రశ్నించారు.క్రిషి విజ్ఞాన కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం పూర్తి నిర్వహణ చేస్తుందని చెబుతూ ఈ విజ్ఞాన కేంద్రాన్ని జగిత్యాలకు వచ్చే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు.సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్,జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య,జిల్లా యూత్ కాంగ్రెసు అధ్యక్షులు బీరం రాజేష్, బండ శంకర్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్,జగిత్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడలు జున్ను రాజేందర్,గుండా మధు, జగిత్యాల పట్టణ యూత్ కాంగ్రెసు అధ్యక్షులు తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, నాయకులు గాజుల రాజేందర్, ధర రమేష్ బాబు, ఎన్నం మదూకర్ రెడ్డి, నల్ల స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# మానకొండూర్ మండల వైద్యాధికారిగా

# మహమ్మద్ సల్మాన్



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన వైద్యాధికారిగా మహమ్మద్ సల్మాన్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ సల్మాన్ కు ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ రాజు నాయక్, వైద్య సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మహమ్మద్ సల్మాన్ మాట్లాడుతూ.... ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా నిరంతరం మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటానని కావున ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వినియోగించుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు.

# ఇంటింటికి ఇంటర్నెట్ సేవలను టీ - ఫైబర్ ద్వారా అందిస్తాం

- రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు
- ఇంటి నుంచే 150 రకాల పౌర సేవలు అందించేందుకు మీ సేవ యాప్ సిద్ధం
- పైలెట్ ప్రాజెక్టు కింద 3 గ్రామాలలో సేవలు ప్రారంభం
- టీ- ఫైబర్ యాప్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 08:-** రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను టీ ఫైబర్ ద్వారా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మంత్రి డి. శ్రీధర్ బాబు హైదరాబాద్ లో టీ - ఫైబర్ యాప్ ను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తో కలిసి లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ అరుణశ్రీలి తో కలిసి ముత్తారం మండలం అడవి శ్రీరాం పూర్ గ్రామ పంచాయతీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గోన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు సమీక్షంలో ఐటీ పరిశ్రమల శాఖ మన రాష్ట్రంలో 7,592 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జీస్, గ్లోబల్ ఎన్విరాన్మెంట్, లెన్స్ కార్ట్ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు అందించే టి-ఫైబర్ యాప్ ద్వారా టెలిఫోన్, ఇంటర్నెట్, కేబుల్ టీవీ , కంప్యూటర్ వంటి అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, వీటిని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా ముందస్తుగా 3 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి టీ ఫైబర్ యాప్, ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్స్ సౌకర్యాలు కల్పించామని, ఇందులో నుంచి వచ్చే అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవలు విస్తరిస్తామని అన్నారు. టీ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా మొదటి సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్బ్యాండ్ కనెక్షన్ అందిస్తామని అన్నారు. మీ సేవా ద్వారా 150 రకాల పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్ సిద్ధం చేయడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో క్యూఎస్కే లను ఏర్పాటు చేయనుందని అన్నారు. షాపింగ్ మాల్స్ మెట్రో స్టేషన్లు సమీకృత కలెక్టరేట్లు, ఇతర ప్రాంతాలు ఇంటరాక్టివ్ క్యూఎస్కే ద్వారా ప్రజల పౌర సేవలు పొందవచ్చని, దరఖాస్తు నింపడం చెల్లింపులు చేయడం సర్టిఫికెట్ ప్రింట్ తీసుకునే అవకాశాలు కల్పిస్తామని అన్నారు. మీ సేవలో ప్రభుత్వం కొత్త సర్వీసులు చేర్చిందని, పర్యాటకశాఖ హెూటల్స్, పర్యాటక ప్యాకేజీల బుకింగ్, దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వయో వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ సర్టిఫికెట్ల జారి, అటవీ శాఖకు సంబంధించి వన్యప్రాణుల బాధితులకు సహాయం కొత్తవి జారి, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు తరలించేందుకు అనుమతులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్, టెలిఫోన్ కనెక్షన్ అందించినందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, మంథని ఆర్డీవో సురేష్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



### వైరా మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో

# 21వేల ఆర్థిక చేయూత...

### నిత్యవసర వస్తువులు వితరణ..



**ది క్రైమ్ న్యూస్ ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 8 )** వైరా మండల ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం సామాజిక సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.. వైరాకు చెందిన చెందిన మైలవరపు భద్రయ్య భార్య పద్మావతి మృతి చెందటం అంతేకాకుండా వారి .ఆర్థిక పరిస్థితిని గమనించి ఖర్చు ల నిమిత్తము. వైరా మండల ఆర్య వైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో కొణతాలపల్లి సుబ్బారావు , వనమా మల్లిఖార్జున రావు అభ్యర్ధన మేరకు దాతల సహకారంతొ 21,000వేల నగదును నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు... వనమా విశ్వేశ్వరరావు , వనమా మల్లిఖార్జున రావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణ మూర్తి మిట్టపల్లి సత్యం బాబు మిట్టపల్లి నాగేశ్వరరావు( గోల్డ్) గజ్జల కృష్ణమూర్తి ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు,కొణతాలపల్లి వెంకట సుబ్బారావు రాయపూడి వెంకటేష్మి,ట్టపల్లి రమణ, కొమిరిశెట్టి శ్రీధర్ గారు కొణతాలపల్లి నగేష్, కొప్పు రావూరి శబరి నాథ్, కొత్తూరు రమణ, వజినేపల్లి వెంకట కోటేశ్వరరావు మిట్టపల్లి జగన్, రాయపూడి నారాయణ రావు దాతలుగా వ్యవహరించి సమిష్టిగా సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ గారు,దారా వెంకట కృష్ణ , వైరా మండల ఆర్య వైశ్య మహాసభ కోశాధికారి సముద్రాల మురళీ కృష్ణ ,గజ్జల నాగేశ్వరరావు ,యంద్రపుడి శివ శంకర్ పాల్గొన్నారు...



### అఖిల భారత యాదవ

# మహాసభ సమావేశం



**మల్లాపూర్, డిసెంబర్ 06:** అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర, జిల్లా బాడీ ఆదేశాల మేరకు మల్లాపూర్ మండలం లో సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పాలమూరు మల్లేష్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రధాన కార్యదర్శి బైరి రాకేష్ ఇతర సంస్థలకు సహకరించి నందున మహాసభ మండల ప్రధాన కార్యదర్శి పదవిని తొలగించి వారు వసూలు చేస్తున్న 200 సభ్యత్వ రుసుము, ఆ సంఘంతో అఖిలభారత యాదవ మహాసభ కు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మండలంలో కొత్త ప్రధాన కార్యదర్శిగా ఎట్టెం మల్లేష్ యాదవ్ (రాఘవపేట్), ఉపాధ్యక్షులుగా పంచతి చిన్న మల్లయ్య( సాతారం), అరికెల గంగారెడ్డి యాదవ్ (వేంపల్లి) నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధన రేకుల సంతోష్ యాదవ్, జిల్లా కార్యదర్శి వెంకటేష్, మండల అధ్యక్షులు సంఘ గంగరాజం, ఉపాధ్యక్షులు సతీష్, శ్రీను, గౌరవాధ్యక్షులు డాక్టర్ రాజా గంగారాం, అన్ని గ్రామాల యాదవ సంఘాల సమక్షంలో నియమించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ యాదవ్ మాట్లాడుతూ స్వార్థ రాజకీయాల కోసం పదవుల కోసం కొత్త సంఘాలు ఏర్పాటు చేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని, యాదవ సంఘాలు వారి దగ్గర సభ్యత్వం తీసుకొని మోసపోవద్దని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ జాతీయంగా 100 సంవత్సరాలుగా ఏనాడు డబ్బులు వసూలు చేయలేదు అన్నారు. మండల అధ్యక్షులు సంఘ గంగారాజం యాదవ్ మాట్లాడుతూ అఖిలభారత మహాసభకు వ్యతిరేకంగా పనులు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తొందర్లోనే గ్రామ కమిటీలు మండల యువజన కమిటీ వేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామా ందీప్, నర్సయ్య , గంగ మల్లయ్య, హరీష్, శ్రీను నాగరాజ్, రాజేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# చందన





## మోకాళ్ళ నొప్పులకు దివ్యౌషధం

# మునగా

ఇటీవల రోజుల్లో ఎంతో మంది మోకాళ్ళ నొప్పులతో మదన పడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా కోట్లాది మందిని మోకాళ్ళ నొప్పులు వేధిస్తున్నాయి. మోకాళ్ళ నొప్పుల వల్ల ఎక్కువ సేపు నిలబడాలన్నా.. నడవాలన్నా.. మెట్లు ఎక్కాలన్నా చాలా ఇబ్బందిగా,





బాధాకరంగా ఉంటుంది. ఈ క్రమంలోనే మోకాళ్ళ నొప్పుల నుంచి బయటపడేందుకు ఎన్నెన్నో మందులు వాడుతుంటారు. మీరు ఈ జాబితాలో ఉన్నారా..? అయితే మీకు మునగాకు చాలా గ్రేట్ గా సహాయపడుతుంది. మోకాళ్ళ నొప్పులకు దివ్యౌషధంగా మునగాకుపని చేస్తుంది. ఇప్పుడు చెప్పబోయే విధంగా మునగాకును తీసుకుంటే మందులు కూడా వాడక్కర్లేదు. సహజంగానే మోకాళ్ళ నొప్పులు పరార్ అవుతాయి. అందుకోసం ముందుగా స్టవ్ ఆన్ చేసి గిన్నె పెట్టుకుని రెండు గ్లాసుల వాటర్ పోసుకోవాలి. వాటర్ హీట్ అవ్వగానే అందులో అర కప్పు ఫ్రెష్ మునగాకు వేసుకోవాలి. అలాగే అర అంగుళం పొట్టు తొలగించి దంచిన అల్లం ముక్క మరియు పావు టేబుల్ స్పూన్ పచ్చి పసుపు కొమ్ము( తురుము వేసుకొని పది నుంచి పదిహేను నిమిషాల పాటు మరిగించాలి. ఆ తర్వాత స్టవ్ ఆఫ్ చేసి మరిగించిన వాటర్ ను ఫిల్టర్ చేసుకుని గోరువెచ్చగా అయిన తర్వాత సేవించాలి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఈ మునగాకు వాటర్ ను తీసుకుంటే ఎముకలు దృఢంగా మారతాయి. ఎముకల బలహీనత దూరం అవుతుంది. దీంతో మోకాళ్ళ నొప్పులు దెబ్బకు పరార్ అవుతాయి.అలాగే ఈ మునగాకు వాటర్ ను తీసుకోవడం వల్ల దంపతుల్లో లైంగిక సమస్యలు తగ్గుముఖం పడతాయి. సంతానోత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. అంతేకాదు.. ఈ మునగాకు వాటర్ ను నిత్యం తాగడం వల్ల బాడీ వెయిట్ కంట్రోల్లో ఉంటుంది. జుట్టు ఒత్తుగా పొడుగ్గా పెరుగుతుంది. మరియు ఒత్తిడి, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు దూరం అవుతాయి. కాబట్టి మోకాళ్ళ నొప్పులు ఉన్నవారు మాత్రమే కాదు ఎవరైనా సరే ఈ మునగాకు వాటర్ ను తీసుకోవచ్చు.

## కూల్ డ్రింక్స్ కన్నా గంజి తాగడం మేలు..



అన్నం వండేటప్పుడు కొందరు గంజిని వార్చొద్దు అంటారు. ఎందుకంటే ఇందులో ఉండే పోషకాలు బయటకు వెళ్తాయంటారు. కానీ ఇలా వార్చిన గంజిని తాగడం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. నేటి కాలంలో చాలా మంది ప్రెషర్ కుక్కర్లు వాడుతున్నారు. దీంతో బియ్యానికి సరిపోయే విధంగా నీరును వాడుతున్నారు. క్రమంలో గంజి బయటకు రావడం లేదు. కానీ పూర్వ కాలంలో అన్నం వండే సమయంలో గంజిని ప్రత్యేకంగా ఒక పాత్రలో పోసి అందులో కాస్త ఉప్పు వేసుకొని తాగేవారు. ఇలా తాగిన వారు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారు. మేం ఒకప్పుడు గంజిని మాత్రమే తాగి బతికాం.. అని పెద్దలు చెబుతూ ఉంటారు.. వీరు చెప్పింది నిజమే. గంజిని మాత్రమే తాగడం వల్ల ఎంతో ఎనర్జీ వస్తుంది.ఇంతకీ ఈ గంజిలో ఎటువంటి విటమిన్ ఉంటుంది? ఇది తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి. ఇప్పుడున్న వారు ఆరోగ్యకరమైన ఆహారం కంటే రుచికమైనదాని కోసం వెతుకుతున్నారు. దీంతో అనేక అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారు. టేస్టీ ఫుడ్ పేరుతో జంక్ ఫుడ్ తినడం వల్ల బరువు పెరుగుతున్నారు. అయితే బరువు పెరగకుండా ఉండాలంటే గంజిని తీసుకోవాలని కొందరు వైద్య నిపుణులు చెబుతున్నారు. మహిళలు రెగ్యులర్ గా గంజి తాగితే రక్తహీనత సమస్య రాకుండా ఉంటుంది. బియ్యంతో తీసిన గంజిని మాత్రమే కాకుండా తృణ ధాన్యాలతో తయారు చేసిన జావాలాంటిది తీసుకోవడం మరీ మంచిదని అంటున్నారు. ఇలా తీసుకున్న వారు బరువు తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గంజిలో బీ విటమిన్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా ఇది ఫైబర్ ను కలిగి ఉంటుంది. గంజిలో ఉప్పు, నిమ్మరసం వేసుకొని తాగడం వల్ల కడుపు నిండినట్లు అవుతుంది. దీంతో బలమైన ఆహారంగా తయారై ఎముకలు పటిష్టంగా మారుతాయి. ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు గంజి మంచి ఔషధంలా పనిచేస్తుంది. ప్రతి రోజు గంజి తాగడం వల్ల ఎనర్జీగా ఉంటారు. అందు చేత కూల్ డ్రింక్స్‌కు బదులు గంజిని తీసుకోవడం చాలా మంచిదని అంటున్నారు. గంజి ఎక్కడ దొరుకుతుంది? ఎవరు అమ్ముతారు? అనే ప్రశ్న కొందరికి ఎదురవుతుంది. గంజి కావాలనుకునేవారు బియ్యంలో కాస్త నీళ్లు ఎక్కువగా కలపాలి. అన్నం కొంచెం ఉడికిటన్లు అవగానే అందులోనే గంజిని ఒక పాత్రలో తీసుకోవాలి. ఇది టేస్టీగా ఉండకపోవచ్చు. ఇందులో కాస్త ఉప్పుతో పాటు నిమ్మరసం వేయడం వల్ల మంచి టేస్టీగా మారుతుంది. ప్రతీ ఉదయం దీనిని తీసుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉంటాయి.

## పచ్చి కొబ్బరి తినడం వల్ల ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలా..?

కొబ్బరిని కల్పవృక్షం అంటారు. ఎందుకంటే ఈ చెట్టులోని ప్రతి భాగం ఏదో ఒక రకంగా మనకు ఉపయోగపడుతుంది. ఎండు కొబ్బరిని, కొబ్బరి నూనెను ప్రతిరోజూ వివిధ వంటకాలను సిద్ధం చేయడానికి.. చర్మం, జుట్టు సంరక్షణకు ఉపయోగిస్తారు. కొబ్బరి నీళ్లు కూడా ఆరోగ్యానికి ఎంత మంచివో స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. కొబ్బరి నూనె, కొబ్బరి నీళ్లు మాత్రమే కాకుండా పచ్చి కొబ్బరిని తీసుకోవడం వల్ల కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కొబ్బరిలో ఫైబర్, ఐరన్, ఫాస్పరస్, సెలీనియం, విటమిన్లు సి, విటమిన్ ఇ, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి అనేక ఖనిజాలు, పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కాబట్టి ఈ రోజు (సెప్టెంబర్ 02) ప్రపంచ కొబ్బరి దినోత్సవం సందర్భంగా పోషకాలు పుష్కలంగా ఉండే పచ్చి కొబ్బరిని తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది: రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడే అనేక ఔషధ గుణాలు కొబ్బరిలో ఉన్నాయి. ఇందులో యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి మన శరీరాన్ని ఇన్ఫెక్షన్లు, అనేక రకాల వ్యాధుల నుంచి కాపాడతాయి. అందువల్ల, పచ్చి కొబ్బరి గుజ్జును రోజూ తినడం వల్ల ఈ ప్రయోజనాలను పొందవచ్చు.

మలబద్ధకం నుంచి ఉపశమనం: తక్కువ ఫైబర్ కంటెంట్ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం మలబద్ధకానికి దారితీస్తుంది. పచ్చి కొబ్బరి మీకు ఈ సమస్య నుండి ఉపశమనం ఇస్తుంది. ఇందులో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. పచ్చి కొబ్బరి గుజ్జును రాత్రి పడుకునే ముందు తీసుకుంటే మలబద్ధకం సమస్య నుంచి రిలీఫ్ ఉంటుంది.

గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది: పచ్చి కొబ్బరి గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగకరం ఎందుకంటే కొబ్బరిలోని కొవ్వు ఆరోగ్యకరమైన కొవ్వు, ఇది శరీరం సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

మెరుగైన నిద్రను ప్రోత్సహిస్తుంది: పడుకునే కొద్దిసేపటి ముందు పచ్చి కొబ్బరిని తినడం వల్ల బాగా నిద్ర పడుతుంది. పచ్చి కొబ్బరిలో మెగ్నీషియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇది కండరాలకు ప్రయోజనం చేకూరుస్తుంది మరియు మంచి నిద్ర పొందడానికి సహాయపడుతుంది.

చర్మానికి కూడా మేలు చేస్తుంది: కొబ్బరిలో ఉండే ఫ్యాటీ కంటెంట్ చర్మానికి పోషణనిస్తుంది. చర్మాన్ని తేమగా ఉంచి చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. అలాగే ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు చర్మాన్ని మొటిమల వంటి సమస్యల నుంచి కాపాడతాయి.

బరువు తగ్గడంలో సహాయపడుతుంది: పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్ కంటెంట్ శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడంలో చాలా సహాయపడుతుంది. అంతేకాకుండా, పచ్చి కొబ్బరి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

జీర్ణ చికిత్స: పచ్చి కొబ్బరి జీర్ణ సంబంధిత సమస్యల నుండి బయటపడటానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే గుణాలు ఆహారం వేగంగా జీర్ణం కావడానికి సహకరిస్తాయి.



## కనుబొమ్మలు నల్లగా, మందంగా

# ఉండాలంటే





ముఖ్యంగా చెప్పాలంటే కొంత మందికి కనుబొమ్మలు చాలా లైట్‌గా కనిపిస్తూ ఉంటాయి. చూడడానికి అసలు బాగుండదు. నిజానికి కనుబొమ్మలు ఉన్నా యా లేదా అనేది కూడా క్లియర్‌గా కనిపించదు. కనుబొమ్మలు బాగుంటే మనం ఇంకా అందంగా కనిపిస్తాము. కనుబొమ్మలు ఒత్తుగా మందంగా ఉండా లంటే ఇలా చేయాలి. అమ్మాయిలకు కనుబొమ్మలు నల్లగా మందంగా ఉంటే ఎంతో అందంగా కనిపిస్తారు. మందంగా లేకపోతే చూడడానికి అసలు బాగుండదు. అయితే కనుబొమ్మలు మందం గా నల్లగా మారాలంటే అలోవెరా జెల్ ఉపయోగించాలి అని నిపుణులు చెబుతున్నారు. అలోవెరా జెల్‌ను అప్లై చేసుకో వడం వల్ల కనుబొమ్మలు మందంగా ఉంటాయి. అలోవెరా జెల్‌ని రోజుకి రెండు సార్లు కనుబొమ్మల మీద రాసి రెండు నుంచి మూడు నిమిషాల పాటు మసాజ్ చేయాలి. ఇలా చేయడం వల్ల చక్కటి ఫలితాన్ని పొందవచ్చు. కొబ్బరి నూనె కూడా ఇందుకు ఎంతో బాగా ఉపయోగపడుతుంది. కనుబొమ్మలు మందంగా నల్లగా ఉండాలంటే కొబ్బరి నూనె రాసుకోవాలి. కాసేపు కనుబొమ్మలను మసాజ్ చేయడం చేయాలి.. ఇలా చేస్తే తిరిగే ఉండదు. ఒత్తుగా కనుబొమ్మలు కనిపిస్తాయి. ముఖ్యంగా చెప్పాలంటే పచ్చి పాలతో కూడా కనుబొమ్మలను అందంగా మార్చుకోవచ్చు. పచ్చిపాలని కనుబొమ్మల మీద రాసి కొంచెం మసాజ్ చేస్తే సరిపోతుంది.అలాగే రాత్రి సమయంలో నిద్ర పోయే ముందు కూడా మీరు రాసుకోవచ్చు. ఇంకా చెప్పాలంటే ఉల్లిపాయ రసం రాసుకుంటే కూడా కనుబొమ్మలు మందంగా తయారవుతాయి. ఆలివ్ ఆయిల్ ను కనుబొమ్మల మీద రాసుకుంటే కనుబొమ్మలు మందంగా ఎదుగుతాయి. అలాగే మీరు అందంగా కూడా కనిపిస్తారు. ఈ సారి కనుబొమ్మలు మందంగా ఉండాలంటే ఇలా ట్రై చేసి చూడండి. మీ అందన్ని ఇంకాస్త పెంచుకోండి.



# వరుస సినిమాలతో మీనాక్షి జోరు

మిస్ ఇండియా మీనాక్షి చౌదరి స్పీడ్ చూస్తుంటే.. వచ్చే ఏడాదికి టాప్ హీరోయిన్ అయి కూర్చునేలా ఉంది. ఆమె లైనప్ అలా ఉంది మరి. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుపెట్టిన ఈ అందాలభామ.. రెండో సినిమా 'హిట్ 2'తో హిట్ అందుకున్నది. అక్కడి నుంచి అవకాశాలు ఈ ముద్దుగుమ్మకి క్యూ కట్టాయి. తమిళ అగ్రహీరో విజయ్‌కు జోడీగా తాను నటించిన పాన్ఇండియా సినిమా సెప్టెంబర్ 5న విడుదల కానుంది. దుల్కర్ సల్మాన్‌కు జోడీగా నటించిన 'లక్కీభాస్కర్' సెప్టెంబర్ 7న విడుదల కానుంది. విశ్వక్‌సేన్‌తో జతకట్టిన 'మెకానిక్ రాకీ' అక్టోబర్ 31న రానుంది. వెంకటేశ్, అనిల్ రావిపూడిల సినిమాలో కూడా మీనాక్షి చౌదరే కథానాయిక. వీటితోపాటు వరుణ్‌తేజ్ 'మట్కా'. ఈ లైనప్ గురించి మీనాక్షిని అడిగితే 'అంతా గాడ్ గ్రేస్. పైగా చేస్తున్నవన్నీ పాన్ ఇండియా సినిమాలే. ఓ వైపు ఆనందంగా.. మరోవైపు భయంగా ఉంది. అటు యంగ్‌స్టర్స్‌తోనూ, ఇటు సీనియర్ హీరోలతోనూ చేసే ఛాన్స్ బహుశా నాకే దక్కిందేమో..' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి.





# వరుస ఫ్లాప్‌లతో వరుణ్

## ఫెయిల్యూర్ దర్శకులతో సినమాలకు ఓకే

ముకుంద' చిత్రంతో హీరోగా అరంగ్రేటం చేశాడు మెగా హీరో కొణిదెల వరుణ్‌తేజ్. ఆ తరువాత తొలిప్రేమ, ఫిదా వంటి విజయాలతో యూత్‌లో మంచి క్రేజ్‌ను తెచ్చుకున్నాడు. ఇక గద్దల కొండ గణెశ్‌తో మాస్ హీరో అనిపించుకున్న ఈ కొణిదెల వారసుడు ఎఫ్-2, ఎఫ్-3 చిత్రాలతో మంచి కామెడీ టైమింగ్ వున్న హీరోగా ప్రూవ్ చేసుకున్నాడు. అయితే ఈ మధ్య కాలంలో వరుణ్‌తేజ్ నటించిన ఆపరేషన్ వాలంటైన్, గాండీవధారి అర్జున చిత్రాలు బిగ్గెస్ట్ ఫ్లాప్ చిత్రాలుగా నిలిచాయి. దీంతోపాటు వరుస ఫ్లాప్‌ల తరువాత కూడా ఈ హీరో ఇటీవల ఫ్లాప్ సినిమాలు ఇచ్చిన దర్శకుల సినిమాల్లో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆశ్చర్యంగా వుంది. ప్రస్తుతం పలాస దర్శకుడు కరుణ్‌కుమార్ దర్శకత్వంలో మట్కా పేరుతో ఓ సినిమాలో నటిస్తున్నాడు వరుణ్. ఇటీవల శ్రీదేవి సోడా సెంటర్ వంటి డిజాస్టర్ సినిమాను రూపొందించాడు కరుణ్‌కుమార్. దీంతో పాటు వరుణ్ మరో రెండు సినిమాలు అంగీకరించాడు. రవితేజతో టచ్ చేసి చూడు వంటి ఫ్లాప్ సినిమాను తెరకెక్కించిన విక్రమ్ సిరికొండ దర్శకత్వంలో ఓ చిత్రంతో పాటు నితిన్‌తో మ్యాస్ట్రో చిత్రంతో పాటు లైక్ అండ్ షేర్ వంటి ఫ్లాప్ చిత్రాలను రూపొందించిన మేర్లపాక గాంధీ దర్శకత్వంలో సినిమా చేయడానికి అంగీకరించారు. గత మూడేండ్లలో ఎలాంటి హిట్‌లు లేని దర్శకులతో వరుణ్ వరుస సినిమాలు చేయడం అందర్ని ఆశ్చర్యపరుస్తోంది. సాధారణంగా సినీ పరిశ్రమలో హీరోలు సక్సెస్ చుట్టు తిరుగుతుంటారు.



# ది ఫ్యామిలీ మాన్ మూడో సీజన్‌కు సన్నాహాలు

రాజ్, డీకే దర్శకత్వంలో వచ్చిన వెబ్ సిరీస్ 'ది ఫ్యామిలీ మాన్' చాలా పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇంతకు ముందు ఈ వెబ్ సిరీస్ రెండు సీజన్ లు వచ్చింది, ఇప్పుడు మూడో సీజన్ కి సమాయత్తం అవుతోంది. ఇందులో మనోజ్ బాజ్ పాయ్, ప్రియమణి జంటగా నటించిన విషయం కూడా తెలిసిందే. మనోజ్ బాజ్ పాయ్ ఇందులో ఒక స్పై గా కనపడతారు, అతను చేసిన శ్రీకాంత్ తివారి పాత్ర ప్రతి ఇంట్లో సుపరిచితం అయిపొయింది అంటే, ఆ పాత్రలో మనోజ్ అంతగా మమేకం అయిపోయారు. ఈ వెబ్ సిరీస్ రెండో సీజన్ లో సమంత రూత్ ప్రభు ఒక విలన్ పాత్రలో అదరగొట్టింది అనే చెప్పాలి. అలాగే ఇప్పుడు ఈ మూడో సీజన్ లో ఆమె ఉందొ లేదో తెలియదు కానీ, చిత్రీకరణ మాత్రం లండన్ లో చేస్తున్నారని భోగట్టా. ఎందుకంటే తెలుగు నటులు సందీప్ కిషన్, మురళి శర్మలు ఇద్దరూ ఈ మూడో సీజన్ లో కనిపిస్తారని అంటున్నారు. సందీప్ కిషన్ మొదటి సీజన్ లోనే కనిపించాడు, మళ్ళీ ఈ మూడో సీజన్ లో అతని పాత్ర ఎక్కువ ఉంటుందని అంటున్నారు.ఆగస్టు 15 నుండి సందీప్ కిషన్, మురళి శర్మ లు లండన్ ఈ 'ఫ్యామిలీ మాన్' చిత్రీకరణకు వెళుతున్నట్టుగా భోగట్టా. సందీప్ కిషన్ ఇప్పుడు తెలుగు సినిమా 'మజాకా' చిత్రీకరణతో బిజీగా వున్నాడు. అయితే ఇప్పుడు ఆ సినిమాకి కొంతకాలం గ్యాప్ ఇచ్చి, ఈ 'ఫ్యామిలీ మాన్' చిత్రీకరణకు లండన్ వెళుతున్నట్టుగా తెలిసింది. అతనితో పాటు మురళి శర్మ కూడా చిత్రీకరణలో పాల్గొంటున్నట్టుగా తెలిసిందే. రాజ్, డీకేలు సందీప్ కిషన్ కి స్నేహితులు అనే విషయం అందరికీ తెలిసిన విషయమే. సందీప్ కిషన్ నటించిన తమిళ సినిమా 'రాయన్' ఈ నెల 26న విడుదల అవుతోంది. ధనుష్ కథానాయకుడిగా, దర్శకుడిగా చేస్తున్న ఈ సినిమాలో సందీప్ కిషన్ ఒక ముఖ్య పాత్రలో కనపడనున్నాడు. ఇది తమిళం, తెలుగులో ఒకేసారి విడుదలవుతోంది.





# మన సినిమాలను మనం తక్కువ చేసుకుంటున్నాం..


## పుష్ప-2 ట్రోల్స్‌పై జాన్వీకపూర్ రియాక్షన్..!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో పుష్ప-2 ఈ నెల 5న గ్రాండ్‌గా విడుదైలంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాధిలోనూ పెద్ద ఎత్తున థియేటర్స్‌లో మూవీ విడుదలైంది. అయితే, అక్కడ ఎక్కువగా ఉత్తరాధిలో థియేటర్లు కేటాయించడంపై పలువురు పెదవి విరుస్తున్నారు. పుష్ప-2 కారణంగా హాలీవుడ్ మూవీ ఇంటర్‌స్టెల్లార్ రీ రిలీజ్ వాయిదాపడిందంటూ పలువురు సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారు. క్రిస్టోఫర్ నోలన్ నటించిన ఈ చిత్రం 2014లో విడుదలవగా.. రిలీజై పదేళ్లైన సందర్భంగా మళ్లీ రీ రిలీజ్ చేయాలని భావించారు. ఐమాక్స్‌ల్లో ఎక్కువగా పుష్ప-2 రిలీజ్ కావడంతో ఇక్కడ ఇంటర్‌స్టెల్లార్ రీ రిలీజ్ వాయిదాపడింది. దాంతో పుష్ప-2కి ఎక్కువ థియేటర్లు ఇచ్చారంటూ విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ పోస్టు బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కంటపడింది. దీనిపై జాన్వీ కపూర్ స్పందిస్తూ.. హాలీవుడ్ వారంతా భారతీయ సినిమాలను మెచ్చుకుంటున్నారని.. కానీ, మనమే మన చిత్రాలను తక్కువ చేసుకుంటున్నామంటూ మండిపడింది. పుష్ప-2 సైతం ఒక మూవీనేనని.. ఈ సినిమాను మరోదానితో పోలుస్తూ తక్కువ చేయడం ఎంత వరకు సబబు అంటూ ప్రశ్నించింది. మీరు ఏ హాలీవుడ్ సినిమాకు సపోర్ట్ చేస్తున్నారో.. వారంతా మన చిత్రాలనే మెచ్చుకుంటుంటే.. మనం మన చిత్రాలను తక్కువ చేసుకుంటూ అవమానించుకుంటున్నామని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటివి చూసినప్పుడే బాధగా ఉంటుందంటూ జాన్వీ ఆవేదన వ్యక్తం చేసింది. ఇదిలా ఉండగా.. బాలీవుడ్‌లోనూ పుష్ప-2 ర్యాంపేజ్ కొనసాగుతున్నది.



# పాత్రకు ప్రాధాన్యం ఉన్న పాత్రలనే చేస్తా: నటి అంజలి

వరుస సినిమాలు, వెబ్‌సిరీస్‌లతో అలరిస్తున్నారు నటి అంజలి. తాజాగా 'బహిష్కరణ' సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే ఇందులోని ఇంటిమేట్ సీన్స్‌పై స్పందించారు. 'కెరీర్ ప్రారంభం నుంచే నాకు మంచి పాత్రలు వచ్చాయి. నా పాత్రకు ప్రాధాన్యం ఉన్న ప్రాజెక్ట్‌లనే ఎంచుకున్నాను. ప్రతీ సినిమాకు హోమ్ వర్క్ చేస్తాను. కొన్ని సినిమాల కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నాను. యాక్షన్ సన్నివేశాలు కూడా డూప్ లేకుండా చేస్తాను. 'నవరస' సిరీస్ చేసినప్పుడు కాస్ట్యూమ్ కారణంగా కొన్ని గంటలపాటు వాష్‌రూమ్‌కు కూడా వెళ్లలేదు. 'బహిష్కరణ'లో ఇంటిమేట్ సన్నివేశాలు చేసే సమయంలో అందరినీ బయటకు పంపి వాటిని చిత్రీకరించారు. అయినా ఆ సీన్ చేసే సమయంలో కొంచెం గందరగోళానికి గురయ్యాను. ఇప్పటివరకు ఇలాంటివి చేయలేదు. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' మంచి సినిమా. నా పాత్రకు నేను ఎంతవరకు న్యాయం చేయగలను అనేది నా చేతిలో ఉంటుంది. సినిమా ఫలితం విషయంలో నేనేం చేయలేను. నా పాత్రకు అనుకున్నదానికంటే మంచి స్పందన వచ్చింది. 'సోషల్ మీడియాలో వచ్చే నెగెటివిటీ గురించి పట్టించుకోను. నా గురించి ఎవరైనా తప్పుగా రాసినప్పుడు చదివి బాధపడతాను. కానీ వెంటనే మర్చిపోతాను. ఇతరుల కోసం పనులు చేయడం మానేశాను. నా పెళ్లిపై కూడా ఎన్నో వార్తలు వచ్చాయి. అలా వస్తున్నాయని నేను పెళ్లి చేసుకోలేను కదా. సమయం వచ్చినప్పుడు చేసుకుంటాను' అని చెప్పారు.





# ఎన్టీఆర్ మంచి డ్యాన్సర్

## కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ ప్రశంసలు

ఎన్టీఆర్ అద్భుతమైన డ్యాన్సర్ అంటూ ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ ప్రశంసలు కురిపించారు. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఎదురైన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆ హీరోను కొనియాడారు. ఎన్టీఆర్‌తో కలిసి పనిచేయడంపై ఆనందాన్ని వ్యక్తంచేశారు. 'దేవర'లోని ఓ గీతానికి నేను నృత్యరీతులు సమకూర్చా. అందులో క్లిష్టమైన స్టెప్పుల్లేవు. చాలా సింపుల్‌గా కంపోజ్ చేశా. ఎన్టీఆర్ స్వీట్ డ్యాన్స్ అదిరిపోతుంది. మీరంతా తప్పక ఎంజాయ్ చేస్తారు' అని అభిమానుల్లో ఆసక్తి రేకెత్తించారు. బాస్కో- సీజర్ ద్వయానికి సినీ అభిమానుల్లో విశేషమైన క్రేజ్ ఉండేది. 'జిందగీ నా మిలేగీ దొబారా'లోని సెనోరిటా పాటకుగానూ 2011లో ఈ ద్వయం జాతీయ అవార్డు అందుకుంది. తెలుగులో 'శ్రీమంతుడు', 'ధ్రువ' తదితర చిత్రాల్లోని పాటలకు కొరియోగ్రఫీ చేశారు. 2016 నుంచి వారిద్దరూ వేర్వేరుగా పని చేస్తున్నారు. ఓవైపు కొరియోగ్రాఫర్‌గా సాగుతూనే 'రాకెట్ గ్యాంగ్' చిత్రంతో దర్శకుడిగా మారారు బాస్కో. ఇటీవల విడుదలై నెట్టింట ట్రెండింగ్‌లో నిలిచిన 'తోబా తోబా' (బ్యాడ్ న్యూజ్) సాంగ్ బాస్కో కొరియోగ్రఫీ చేసిందే. చాలాకాలం తర్వాత తెలుగులో 'దేవర'కు వర్క్ చేశారు. జాన్వీ కపూర్ హీరోయిన్. తొలి భాగం సెప్టెంబరు 27న ప్రేక్షకుల ముందుకురానుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com